ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం

★★★ Telephones: 74212, 74343

సంపుటి 15
సంచిక 124

విజయవాడ, నవంబరు 5, 1974 మంగళవారం

4 పేజీలు
25 పైసలు

123062

గోవాలో ప్రాచీన వస్తు పరిరక్షణ

పనాజీ, నవంబర్ 4— పాత గోవాలో ఎన్నో ప్రాచీనమైన క్రైస్తవ ఆలయాలను పరిరక్షించడానికి కుదిచిన పది సంవత్సరాలలో భారత పురాతత్వ పరిశోధన సంస్థవారు మువ్వయి లక్షల రూపాయలకుపైగా ఖర్చుపెట్టారు పోయిన ఆరు మాసాలలోనే కట్టడాల మరమ్మతులు, రసాయనాల సహాయంతో వర్ణచిత్రాల పరిరక్షణ మ్యూజియం గ్యాలరీల పునర్నిర్మాణం, యాత్రా సౌకర్యాలు వంటి కార్యక్రమాలకు ఏడు లక్షల రూపాయలను వినియోగించినట్లు డొరంగాదాట్‌లోని సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టు శ్రీ ఎస్. ఆర్. రావు వెల్లడించారు.

న్యాచురల్ గ్యాస్‌నుంచి ప్రొటీన్

హాంబర్గ్, నవంబర్ 4— న్యాచురల్ గ్యాస్‌నుంచి జీవసంబంధమైన ఉత్పత్తులను ఉత్పత్తిచేయడాన్ని గురించి జరుగుతున్న పరిశోధనలు ఉన్నతస్థాయిని చేరాయి ఈజిప్షియన్ పరిశోధకుడు డాక్టర్ మోనిర్ నగూద్ మూడేళ్ళ క్రితం ఉత్తర జర్మనీలో వున్న తన పరిశోధనాలయంలో బాంగాబాదువను పోలిన బాక్టీరియాను కనుగొన్నారు. అది ఒక మిల్లీమీటర్‌లో వెయ్యవ వంతు ప్రమాణంలో వున్నదట దీనితో వర్తమాన దేశాలకు చౌకగా పుష్టికర ఆహారపదార్థం లభించగల అవకాశాలు కానవచ్చాయి

పాట్నాలో లాఠీఛార్జి, బాష్పవాయువుల మధ్య రాష్ట్ర మంత్రుల ఘెరావ్: శ్రీ జయప్రకాశ్‌తో సహా మరికొందరు అగ్రనాయకులకు గాయాలు, వందలాదిగా అరెస్టులు

పాట్నా, నవంబరు 4— లాఠీచార్జీలు, బాష్పవాయి ప్రయోగం జరుగుతున్నా కూడా పర్యోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్ నారాయణ్ నేడు వేలాదిమంది వలంటీర్లకు నాయకత్వం వహించి, మంత్రుల నివాస గృహాలకు యాత్ర జరిపించి, మంత్రులను ఘెరావ్ చేయడంతో ఎనిమిది నెలలుగా సాగుచున్న ఆందోళన ఉగ్రరూపం దరించింది

నాయకులకు గాయాలు

పాట్నా, నవంబర్ 4— మంత్రుల నివాస భవనాలు, సెక్రటేరియట్ ఘెరావ్‌కు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వాన నేడు జరిగిన ప్రదర్శనను చెదరగొట్టడానికి పోలీసులు పిక్కు ఎర్యాయాలు లాఠీ చార్జి, బాష్పవాయు ప్రయోగాలు చేశారు

రెవిన్యూ భవనం వద్ద జరిగిన లాఠీ చార్జిలో శ్రీ జయప్రకాశ్, జనసంఘం నాయకులు శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ కూడా గాయపడ్డారు.

విమానంలో పాట్నా నగరం గస్తీ

నేటి ఉదయం నుంచి ఉన్నతాధికారులున్న ఒక విమానం పాట్నా నగరంపై గస్తీ తిరుగుతున్నది. ప్రదర్శనను, ఘెరావ్‌ను నిరోధించడానికి పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

గస్తీ తిరుగుతున్న విమానంలో వైర్లెస్ వుంది. ఆ విమానంనుంచి పాట్నా వీధులలో గస్తీ తిరుగుతున్న పోలీసులకు ఆదేశాలిస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విమానంనుంచి ఆదేశాలిస్తున్నారు.

నేటి ఉదయం 9-30 గంటలవరకు గాంధి మైదానం నిర్మానుష్యంగా వుంది. అక్కడ మాత్రం పోలీసులున్నారు. గాంధి మైదానం వైపుకు వెళ్ళే అన్ని వీధులలోను బారికేడ్స్ నిర్మించారు. ఆ బారికేడ్స్‌వద్ద సాయుధ పోలీసులు, మెజిస్ట్రేట్ ఉన్నారు.

బాష్పవాయు ప్రయోగం

గాంధి మైదానంలోకి అక్రమంగా చొచ్చుకువచ్చిన వేలాది ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు

లాఠీ చార్జీ

ప్రెసర్ రోడ్డువద్ద బారికేడ్‌ను చేదించి, ముందుకు పురోగమించడానికి ప్రయత్నించిన జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జీ చేశారు.

లాఠీచార్జీ జరగడంతో ప్రదర్శకులు రోడ్డుపై బైఠాయించి ప్రారంభించారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటి ఉదయం 9-00 గంటలకు తన నివాస భవనం నుంచి బయలుదేరారు. ఆయన నేడుజరిగిన చారిత్రాత్మక యాత్రకు నాయకత్వం వహించారు.

శ్రీ నారాయణ టాపులేని జీపులో గాంధి మైదానంవైపుకు బయలుదేరారు.

పాత కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా కూడా ఆయనతో వున్నారు. శ్రీ నారాయణ్ తీవు వెనుక తరలాలి సర్వోదయ కార్యకర్తలు, విద్యార్థి నాయకులు నినాదాలు చేస్తూ బయలుదేరారు.

లాఠీచార్జీలను, బాష్పవాయు ప్రయోగాలను లక్ష్యపెట్టకుండా వేలాది ప్రజలు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వాన సెక్రటేరియట్, లెజిస్లేటర్ల హాస్టల్ వైపుకు బయలుదేరారు.

సెక్రటేరియట్, లెజిస్లేటర్ హాస్టల్ మంత్రుల నివాస భవనాలను ఘెరావ్ చేయడానికి ఈ ఊరేగింపు బయలుదేరింది.

ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు అనేక పర్యాయాలు లాఠీచార్జీలు జరిపారు. బాష్పవాయు ప్రయోగాలు చేశారు. అయినప్పటికీ ప్రదర్శకులు తిరిగిగుమిగూడి ఊరేగింపు కొనసాగించారు

శ్రీ నారాయణ్, పాత కాంగ్రెస్ నాయకులు శ్రీ త్యామనందన్ మిశ్రా జనసంఘ నాయకులు శ్రీ నానాజీ దేశ్‌ముఖ్‌లు స్వయంగా పెక్కు సార్లు బారికేడ్స్‌ను చేదించుకొని గాంధి మైదానంనుంచి ఊరేగింపుగా ముందుకు వెళ్ళారు.

గాంధి మైదాన్‌కు పశ్చిమంగావున్న స్టేట్ బ్యాంకి ఆవరణలోకి ప్రవేశించడానికి శ్రీ నారాయణ్‌ను అనుమతించారు

అయితే జనసందోహం గాంధి మైదానంలోకి ప్రవేశించడంతో పోలీసులు లాఠీచార్జి జరిపి, బాష్పవాయు ప్రయోగం చేశారు.

గాంధి మైదానంలోకి అక్రమంగా ప్రవేశించినందుకు రెండు వందల మందికిపైగా అరెస్టుచేసినట్టు పోలీసులు అన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ - గాంధి మైదానంవద్దకు నేటి ఉదయం 10-15 గంటలకు వచ్చారు. శ్రీ నారాయణ్ ఒక బారికేడ్ వద్దకు రావడంతో వేలాది ప్రజలు గాంధి మైదానంలో ప్రవేశించారు. అప్పుడు మేజిస్ట్రేట్ పైకి ఒక ప్రకటన చేస్తూ గాంధి మైదానంలో ప్రవేశించిన వారందరు అరెస్టు కాబడినట్టు తెలిపారు.

దానితో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కూడా అరెస్టు కాబడినట్టు భావించారు. అయితే శ్రీ నారాయణ్ గాంధి మైదానంలో ప్రవేశించలేదని అందుచేత ఆయనను అరెస్టు చేయలేదని అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ వై.పి. వర్మ ప్రకటించారు.

నిర్మానుష్యంగా వున్న పాట్నా

పాట్నా నగరంలో వీధివీధికి బారికేడ్స్ వుండడంతోను, వీధులలో ఎవరిని వెళ్ళనీయకపోవడంతోను, పాట్నా నగరం నిర్మానుష్యంగా కనిపిస్తున్నది.

అక్కడొక కాకు, ఇక్కడొకరు తిరిగే మాత్రం కనిపిస్తున్నారు.

గాంధి మైదానంవైపు ఎవరిని వెళ్ళనీయడంలేదు

బీహార్ సర్వోదయ మండలి కార్యాలయం ఆవరణలో వున్న రెండు వేల మంది సత్యాగ్రహులను పోలీసులు అరెస్టుచేశారు. వీరిని విన్న అర్ధరాత్రి తరువాత అరెస్టు చేసి బస్సులలో తీసుకెళ్ళారు.

శ్రీ నారాయణ్‌ను అరెస్టు చేసినట్టు వచ్చిన వార్తను ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ ఖండించారు.

బీహార్ పాత కాంగ్రెసు నాయకులు

(మిగతా 2 వ పేజీలో)

'విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పని ఆగబోదు'

మంత్రి బసిరెడ్డి హామీ

(ఆంధ్రజ్యోతి విలేకరి)

తిరుపతి నవంబరు 4— విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం మానుకోవలసిన పని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి విద్యార్థుల ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పని నెమ్మదిగా జరుగుతున్నదని ఆయన చెప్పారు

రాయలసీమలో తిరుపతి, కడప మరొక జోన్ మూడు మెగా ఉక్కు ఫ్యాక్టరీలు త్వరలో ప్రారంభింపబడనున్నట్టు మంత్రి చెప్పారు.

కేంద్రం ప్రస్తుతం పరిశ్రమలకంటే అహారంపై ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నదని, ఏమైనప్పటికీ విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ పని నిలుపుదల చేయటం జరగదని శ్రీ బసిరెడ్డి స్పష్టం చేశారు.

ఆరు జిల్లాలలో దాళ్వా రైతులకు 8 కోట్ల ఋణం

సహకార కేంద్ర బ్యాంకులచే ఏర్పాట్లు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

విజయవాడ నవంబరు 4— దాళ్వా అభివృద్ధికి ఈ పథకరచన ప్రభుత్వం విడుదలకు ఎకరాలు అదనంగా పొగులోకి తేవాలని తలపెట్టినదృష్ట్యా, రైతులకు వసతులలో ఋణసదుపాయాలు కలిగించడానికి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు అనుకోళ్లు మా పాయలు ఏర్పాటుచేయవలసియున్నాయి ఇతర బ్యాంకులు మరో రెండు కోట్లు సమకూరుస్తాయి

కృష్ణా, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో ఇప్పటికే సాగులోవున్న 9.5 లక్షల ఎకరాలకాక ఇప్పుడు అదనంగా 5.5 లక్షలు సాగులోకి తేవన్నారు. ఈ ఆరు జిల్లాలలోని పది కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు (కృష్ణా, నెల్లూరు, గుంటూరు, విజయవాడ, ఇందూరు, ఏలూరు, అమలాపురం, రాజమండ్రి, కాకినాడ) వేరేగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో పంపిణీకై ఋణాలను సకాలంలో రైతులకు అందజేయడానికి, దీనిని ఒక ఉద్యమంగా, మాగన ఉత్సాహంతో చేపట్టదగు వర్ధమానలను వరిశీలించారు. సహకార మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు సమావేశాన్ని ప్రారంభించారు.

సమావేశంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వర్సస్ ఇన్‌చార్జి శ్రీ అక్కిరాజు వామదేవరావు, మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి ఎస్ శ్రీవాస్తవ, కోఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రారు శ్రీ టి. లక్ష్మీరెడ్డి, రిజర్వుబ్యాంకు అధికారులు రాష్ట్ర వ్యవసాయ శాఖ సీనియర్ అధికారి ఒకరు పాల్గొన్నారు.

సహకారరంగంలో మరింతగా సభ్యులను చేర్పించుకునే కార్యక్రమం గ్రామస్థాయిలో ఉధృతంగా సాగాలని బ్యాంకులను ఈ సమావేశంలో కోరడం జరిగింది.

చిన్నరైతులకు సదుపాయం

చిన్న రైతులకు ఇక నుంచి వాటా ధనంగా మొదటి సంవత్సరం ఐదుశాతం తర్వాత సంవత్సరం మూడుశాతం. ఆ తర్వాత రెండు శాతం చొప్పున వసూలు చేయాలని, తద్వారా మొదటి సంవత్సరమే వాటా ధనంపై 20 శాతం ఋణం భారం పడుపాయం కల్పించడానికి నిర్ణయించారు వీరి నుంచి పొదుపు డిపాజిట్‌కింద రెండు శాతం వసూలు నిలిపివేయాలని కూడా నిర్ణయించారు.

కేంద్ర కార్యాలయాలలో కాక, గ్రామాలలో రైతులకు అందుబాటులో వుండే పద్ధతిలో ఋణ పంపిణీ చేయడానికి నిర్ణయించారు. ప్రభుత్వ భూములకు కేటాయించిన పెక్కు సహకార వ్యవసాయక్షేత్రాలు, సీడ్ లేక్ సొసైటీల సభ్యులకు కూడా ఋణసదుపాయం కల్పిస్తారు.

ఎరువులు, విత్తనం సమృద్ధిగా లభింపచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదృష్ట్యా, స్వల్పకాలిక ఋణసదుపాయం కల్పనలో కీలకమైన వాణ్ణి నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు ఋణ పదుపాయానికి చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం లక్ష్యాలను శ్రీ బత్తిన సుబ్బారావు, శ్రీ వాసుదేవరావు వత్రికల వారికి వివరించారు.

రాష్ట్ర సహకార బ్యాంకు, సెంట్రల్ బ్యాంకుల ద్వారా, ఖరీఫ్ తరుణంలో 30 కోట్ల రూపాయల ఋణంగా పంపిణీచేసినదనీ, ఇంత పెద్ద మొత్తం మున్నెన్నడూ జరగలేదని వారు చెప్పారు ఇందులో 12 కోట్లు చిన్న రైతులకు వెళ్ళింది. వ్యవసాయేతర రంగంలో కూడా బ్యాంకు కార్యకలాపాల విస్తరణకు నిశ్చయించినట్టు వారు తెలిపారు.

వత్రికా సమావేశంలో సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ లక్ష్మారెడ్డి, బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ శ్రీవాస్తవకూడా పాల్గొన్నారు.

పదెకరాల మాగాణి, పదెకరాల మెట్టు పున్నవారిని చిన్న రైతులుగాను, అంతకు పైబడి పున్నవారిని పెద్ద రైతులుగాను ఎరగణిస్తారు. ఎకరానికి 300 నుంచి నాలుగు వందలవరకు ఋణం ఇవ్వాలని లక్షించినట్టు వారు తెలియజేశారు.

బియ్యం కనీసధర క్వింటాల్ పంద రూపాయలు

రాష్ట్ర రైతు మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి

రాజమండ్రి, నవంబరు 4— ఇతర రకం బియ్యానికి 90 రూపాయలు, సన్న రకం బియ్యానికి వంద రూపాయలుగా కనీస ధరను నిర్ణయించాలని, కిలో 1.40 పైసలవంటున్న తవకధరల దుకాణాల ద్వారా నిత్యావసరాలకు నిష్పక్షపాతంగా పంపిణీచేయాలని రాష్ట్ర రైతు మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను దారితీసిన కారణాలనుకూడా పరిశీలించడానికి నిపుణులను నియమించవలసిందని కోరింది.

శ్రీ ఎం. జగన్మోహనరెడ్డి అధ్యక్షత వహించారు.

బియ్యం పై గల అంతరరాష్ట్ర రవాణా ఆంక్షలను తొలగించవలసిందని, రాష్ట్రంలో అవసరాలు తీరితరువాతనే ఎగుమతిచేయాలని ప్రభుత్వాన్ని ఈ సభ కోరింది.

ప్రతి తాలూకా కేంద్రంలోను మహిళామండలి భవనం

కర్నూలులో ప్రాంతీయ స్త్రీ సంక్షేమ శాఖ డైరెక్టర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, నవంబరు 4— నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, కడప, ప్రకాశంజిల్లాలలో సుమారు 200 మహిళా మండలులు వున్నాయని ప్రాంతీయ స్త్రీ సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రీమతి వరలక్ష్మి నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఆ దుపల్ల ఈ ప్రాంతంలోని కనీసం ప్రతి తాలూకా కేంద్రంలోను స్వంత భవనం ఏర్పాటు చేయతలపెట్టినట్టు ఆమె చెప్పారు

నెల్లూరులో ఒక శిశు సంక్షేమ కేంద్రాన్ని నిర్మించడం జరుగుతుందని. నెల్లూరుజిల్లా పరిషత్ ఉచితంగా స్థలం ఇస్తుందని, దాని నిధులనుంచి అయిదు శాతం గ్రాంటుకింద 83 వేల రూపాయలు మంజూరుచేసినట్టు ఆమె చెప్పారు. ధర్మవరంపద్దశిశు సంక్షేమ కేంద్రం నిర్మాణానికి అనంతపురం జిల్లా పరిషత్తు కూడా 83 వేల రూపాయలు ఇచ్చినట్టు శ్రీమతి వరలక్ష్మి తెలియజేశారు.

ఉరవకొండలో మేడ కళాశాల దారికలుపుకు ఒక కేంద్రం, 50 సంవత్సరాలు పైబడిన మహిళలకు ఒక కేంద్రం ప్రారంభించినట్టు ఆమె అన్నారు.

మునిసిపల్ పట్టణాలలో శిశుసంక్షేమ కేంద్రం ప్రారంభించడానికి మునిసిపాలిటీలు తమ అదాయంలో అయిదుశాతం కేటాయించాలని ఆమె కోరారు.

పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తులలోని మహిళాసభ్యుల ప్రాంతంలోని ముఖ్య సేవికల మహాసభ ఇక్కడ ఏర్పాటుచేసున్నారు. పంజాబ్, మహారాష్ట్రాలలో మాదిరిగా ఉమ్మడి పరిశ్రమలు, కుటీర పరిశ్రమలలోను, ఇతర వృత్తులలోను మహిళలకు ఉపాధి కల్పించడానికి మార్గాలను, పద్ధతులను సూచించడానికి ఈ మహాసభ ఏర్పాటుచేశారు.

హరిజనులకు, గుర్తించబడిన జాతులు, బలహీనవర్గాలలోని మహిళలకు ఉపాధి కల్పించాలని కూడా శ్రీమతి వరలక్ష్మి అన్నారు.

ఢిల్లీలో పాక్షికంగా బంద్

న్యూఢిల్లీ, నవంబరు 4 — అధిక ధరలకు, అవినీతికి, నిరుద్యోగానికి నిరసనగా నేడు బంద్ జరపాలని ఢిల్లీ రాజ్య సంఘర్ష సమితి యిచ్చిన విజ్ఞప్తిని ప్రజలు అంతగా పట్టించుకొన్నట్టు కన్పించలేదు. అత్యవసర సర్వీసులన్నీ సక్రమంగా నేడు పని చేస్తున్నాయి.

కొన్ని ప్రాంతాలలో రాళ్ళు రువ్విన సంఘటనలు, బస్సులను ఆపిన వార్తలు మినహా దుస్సంఘటనలు జరగలేదు.

ముందుజాగ్రత్త చర్యగా పోలీసులు 500 మందిని అరెస్టు చేశారు.

పెక్కు ప్రాంతాలలో దుకాణాలను మూసివేశారు పరిస్థితి శాంతియుతంగా వుంది.

టాక్సీలు, స్కూటర్లు నడుస్తున్నాయి. బస్సుల వద్ద క్యూలున్నాయి. రాజధానిలోని పాఠశాలలను మూసివేశారు. బస్సులు మామూలుగా తిరుగుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ఆసుపత్రులు, విద్యా సంస్థలు మామూలుగా పనిచేస్తున్నాయి.

కనాట్ సర్కస్‌లో మాత్రం దుకాణాలను మూసివేశారు.

ఢిల్లీలో ప్రధాని షాపింగ్

న్యూఢిల్లీ నవంబరు 4— ప్రధాని ఇందిరాగాంధి నేటి మధ్యాహ్నం ఢిల్లీలో విలాస వస్తు విక్రయ ప్రాంతమైన కనాట్ ప్లేస్‌లో వస్తువులు కొనుగోలుకు వెళ్ళారు.

నేడు బంద్ విజ్ఞప్తి ననుసరించి పెక్కు దుకాణాలు ఆ ప్రాంతంలో మూసివేసి వున్నాయి. అయితే ప్రభుత్వం ఎంపోరియం లలోసహా కొన్ని దుకాణాలు తెరిచివున్నాయి

కనాట్ ప్లేస్‌లో ప్రధాని అరగంటసేపు వున్నారు. ఖాది గ్రామోద్యోగీయ భవనంలో ఆమె కొన్ని వస్తువులు కొన్నారు. తరువాత ఇర్విన్ రోడ్డులోని రాష్ట్ర ప్రభుత్వాల ఎంపోరియంను సందర్శించారు.

ఢిల్లీ ఎంపోరియంలో ఆమెకు పెద్దపీట కొప్పువత్తి బహూకరించారు

కాశ్మీర్ ప్రభుత్వం ఎంపోరియంలో ఆమె పెద్ద కాశ్మీర్ శాలువాను ఎన్నిక చేశారు. దానిని సేరుగా తీసిపుచ్చవలసిందని, కొద్దిరోజుల తరువాత కొనగలనని ప్రధాని అన్నారు.

లోకం తీరు

"ఒక్క నెంబరు తేడాతో యాభై రూపాయలే పోయాయి, సంతోషించండి. వేలూ, లక్షలూ పోలేదు, అంతవరకు మనం చాలా అదృష్టవంతులం!"



శ్రీ జయప్రకాశ్‌తో జరిపిన చర్చలలో శ్రీమతి గాంధి అనుసరించిన వైఖరిని కేంద్ర మంత్రివర్గం ఆమోదించినట్టు వార్త

రైల్వే వ్యాగన్లదుర్వినియోగం నిరోధానికై చట్టం సవరణ

—బోర్డు అధ్యక్షుడు బేరీ వెల్లడి

మద్రాసు, నవంబర్ 4— అక్రమ నిల్వలు తిలువచేయడానికి పాల్పడే వీధి నిరాయికీలేసు వ్యాపారులు రైల్వే వ్యాగన్లను దుర్వినియోగం చేయకుండా నిరోధించడానికై భారత రైల్వేల చట్టాన్ని సవరించడం జరుగుతుందని రైల్వే బోర్డు చైర్మన్ శ్రీ ఎం ఎస్. బేరీ నేడు ఇక్కడి విలేకరులకు తెలిపారు

ఇప్పుడున్న రైల్వే చట్టంవల్ల వ్యాగన్ల భారాన్ని పొందుతున్న సౌకర్యాల గురించి ఆయన ప్రస్తావించారు

వ్యాగన్లు దుర్వినియోగం కాకుండా చూడడానికి ప్రస్తుత సెల్ఫ్ ఎడెస్ బుకింగ్ విధానాన్ని మరింత కట్టుదిట్టం చేయడం జరుగుతుందని. దానివల్ల అక్రమ వ్యాపారం నిరోధించడానికి వీలు కలుగుతుందని ఆయన చెప్పారు.

జీవితావసర వస్తువుల నిల్వలు పేరు కునిపోతే వాటిని గమ్యస్థానాలకు చేర్చే విషయం గురించి రైల్వే అధికారులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతిస్తారని శ్రీ బేరీ తెలియచేశారు

మద్రాసు నుంచి ఢిల్లీకి రాజధాని ఎక్స్‌ప్రెస్

మద్రాసు-న్యూఢిల్లీ రూట్‌లో రాజధాని ఎక్స్‌ప్రెస్ ఏర్పాటుచేసే విషయం గురించి ఆయన ప్రస్తావించి ఈ రూట్‌లో జంట రైలు మార్గం నిర్మాణం పూర్తి అయిన తరువాతనే దానిని నడపడానికి వీలుకలుగుతుందని. మొత్తం రూట్‌లో మూడవ వంతు భాగంలో జంట రైలు మార్గం నిర్మాణం పూర్తి కావలసివున్నదని అన్నారు

రైల్వే ఉద్యోగుల సమ్మెలో పాల్గొన్న ఉద్యోగుల సర్వీసులకు ముప్పువాటిల్లకుండా తీసుకున్న చర్యల గురించి వివరిస్తూ ఇంత వరకు ఐదు లక్షల కేసులలో మూడు లక్షల కేసులను కొద్ది వ్యవధిలోనే పరిష్కరించి వారికి ప్రయోజనం చేకూర్చడం జరిగిందన్నారు

రైలు ఛార్జీలను పెంచడంవల్ల ఎయిర్ కండిషన్డ్ తరగతి ప్రయాణీకులు తమ ప్రయాణాలను విమానాలలోనే కొనసాగిస్తున్నారని. ఆ కారణాన ఎయిర్ కండిషన్డ్ తరగతి ప్రయాణీకుల సంఖ్య తగ్గిందని బోర్డుచైర్మన్ ఎం.ఎస్. బేరీ చెప్పారు. అయితే. ఇతరతరగతుల ప్రయాణీకుల సంఖ్య తగ్గింది లేనిది అయన తెలుపలేదు,

ఎయిర్ కండిషన్డ్ కోచ్‌ల సంఖ్యను రైల్వేలు తగ్గిస్తున్నాయని. దని కారణం కారణంగా వాటి అవసరం కూడా అంతగా వుండదు అని అన్నారు. ఇంతవరకు మొదటి తరగతిలో దూర ప్రయాణాలు చేసేవారు ఇప్పుడు రెండవ తరగతిలో పయనిస్తున్నారని శ్రీ బేరీ పేర్కొన్నారు.

భారతదేశంలోని రైలుబండ్లలను మిగతా దేశాలలోని రైలు బండ్లలో పోల్చి చూస్తే చాల స్వల్పమని అన్నారు.

హైదరాబాద్‌లో విద్యార్థుల విధ్వంసకాండ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 4—ప్రభుత్వ సాంకేతిక కళాశాలకు చెందిన వారని చెబుతున్న సుమారుమంది విద్యార్థులు నేటి ఉదయం హైదర్‌గూడాలో వున్న సాంకేతిక విద్యా శాఖ డైరెక్టర్ కార్యాలయంలో ప్రవేశించి విధ్వంస కాండకు పాల్పడినట్టు తెలుస్తున్నది.

త్వరలో వెలువడనున్న ఎంసెట్ పరీక్షాల దాల అసంతృప్తికరంగా వుండగలవన్న భయాందోళనతో కోపోద్రిక్తులై ఈ విధ్వంస చర్యలకు దిగినట్టు తెలుస్తున్నది.

విద్యార్థి ప్రదర్శకులు డైరెక్టరు కార్యాలయంలో ప్రవేశించి టైప్‌రైటరు, ఫ్యాన్లు, టెలిఫోన్‌లు, పర్నిచర్, ట్యూబ్‌లైట్లు తదితర సామగ్రిని తునాతునకలు చేసినట్టు, ఫైళ్ళను చించివేసినట్టు తెలుస్తున్నది.

ఈ సంఘటన జరుగుతున్న సమయంలో ఇద్దరు, ముగ్గురు కాపలాదార్లు మాత్రమే వున్నారట.

ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు గట్టిబందోబస్తు చర్యలు తీసికొన్నారు

పేదలకు భూముల పంపిణీని త్వరితం చేయడానికి ప్రస్తుత పద్ధతిలో మార్పులు

రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 4 — హరిజనులు, గిరిజనులు, ఇతర బలహీనవర్గాల వారికి బంజరుభూముల పట్టాలను యివ్వడంలో జాప్యాన్ని నివారించడానికి ప్రస్తుతం వున్న ఎద్దతిని సంస్కరిస్తున్నారు

రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి నేటి ఉదయం ఇక్కడ పత్రికల వారికి ఈ విషయం తెలియజేశారు.

ఇప్పుడు తలపెట్టిన మార్పుల ప్రకారం. ఏదైనా భూమిపై వివాదం తలెత్తినప్పుడు ప్రస్తుతం వున్న మూడు దశలనుంచి దానిని ఒకటే లేక రెండు దశలకు తగ్గిస్తారు అదేవిధంగా గెజెట్ నోటిఫికేషన్ పద్ధతి వల్ల జరుగుతున్న జాప్యాన్ని తొలగించడానికి ఆ ఎద్దతిని రద్దు చేస్తారు.

ఎట్టూరు ఎ పిఐ ఎద్దతిని పీలైనంత సేగిరపరచేందుకు చేయదగు మార్పులను గురించి శ్రీ నరసారెడ్డి ఇటీవల జిల్లా కలెక్టర్లు, జిల్లా రెవిన్యూఅధికారులు, రెవిన్యూ, న్యాయ శాఖల కార్యదర్శులు, ఈ సమస్యను చూసే రెవిన్యూ బోర్డు సభ్యులతో ఎర్పాటు జరిపారు.

రాష్ట్రంలో ప్రస్తుతం మిగిలివున్న ఐదు లక్షల ఎకరాల ఐదారు భూమిని సంపన్నరాంతానికి ఎంపిఐ చేయడం జరుగుతున్న విశ్వాసాన్ని మంత్రి వ్యక్తంచేశారు ఇప్పటివరకు 15 నుంచి 16 లక్షల ఎకరాల వరకు ఎంపకం చేయడం జరిగిందని ఆయన చెప్పారు

చిత్తూరు జిల్లాలో లక్ష ఎకరాలు, అనంతపురంలో 64 వేలు, ప్రకాశం జిల్లాలో 53 వేల ఎకరాలు ఎంపిఐకి వున్నట్టు శ్రీ నరసారెడ్డి చెప్పారు

ఇతర జిల్లాలలో ఎంపిఐకిగాను లభ్యమైన భూములు: శ్రీకాకుళం 2000 ఎకరాలు, విశాఖపట్నం, తూర్పు గోదావరిలో వెయ్యేసి ఎకరాలు, పశ్చిమగోదావరి జిల్లాలో తొమ్మిది వేలు, కృష్ణా 17 వేలు, గుంటూరు ఎడువేలు, కడప 34 వేలు, కర్నూలు తొమ్మిదివేలు, మహబూబ్‌నగర్ 30 వేలు, మెదక్ 12 వేలు, నిజామాబాదు 30 వేలు, కరీంనగర్ 30 వేలు, ఆదిలాబాదు 25 వేలు, వరంగల్ ఆరువేలు ఖమ్మం 62 వేలు, నల్గొండ 24 వేలు, హైదరాబాద్ జిల్లాలో 11 వేల ఎకరాలు

పట్టాలు పంపిణీని త్వరితం చేసేందుకుగాను, ఇటీవల 20 మంది డిప్యూటీ కలెక్టర్లు, 40 మంది రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లతో ప్రత్యేక సిబ్బందిని నియమించినట్టు మంత్రి తెలిపారు. అవసరమైతే, ఇందు నిమిత్తం మరి కొంతమందిని వేస్తామని ఆయన చెప్పారు.

ఖమ్మం, కరీంనగర్ జిల్లాలలో అధికారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి వివరించారు. ఖమ్మంజిల్లాలో కొన్ని భూముల గురించి రెవిన్యూ, అటవీ శాఖల మధ్య వివాదం వున్నది. కరీంనగర్ జిల్లాలో భూమికి నామ మాత్రమైన దరకట్టి, వాటికి దశలవారీ చెల్లింపును నిర్ణయించవలసి వున్నదని అన్నారు. ఈ భూమిని పోడం పాడు ప్రాంతాలు క్రిందని కనుక ఇది అవసరమైనదని చెప్పారు

స్వాతంత్ర్య సమర యోధులకు కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యం రద్దు చేయాలని చినపుడు ప్రధానిని సోషలిస్ట్ పార్టీ అధి ఎతి బ్రిజ్నెవ్ ఆహ్వానించారు.

ఇండిపెండెంట్ లెజిస్లేటర్లు 9 మంది కాంగ్రెసులో చేరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 4— ఇద్దరు మాజీ స్వతంత్రపార్టీ లెజిస్లేటర్లు ఒక తెలంగాణా ప్రజాసమితి సభ్యునితో సహా తొమ్మిదిమంది ఇండిపెండెంట్ లెజిస్లేటర్లను నేడు కాంగ్రెస్ లెజిస్లేటర్‌పార్టీలో చేర్చుకున్నారు.

ఆ తొమ్మిది మందిలో ఒక శాసన మండలి సభ్యుడు, మరొకరు నామినేటెడ్ సభ్యుడు

దీనితో రాష్ట్ర శాసనసభలో కాంగ్రెసు లెజిస్లేటర్‌పార్టీ బలం 227కు పెరిగింది. శాసనసభ సభ్యుల మొత్తం సంఖ్య 287

నేడు కాంగ్రెసుపార్టీలో చేరిన వారి పేర్లు: శ్రీయుతులు వి. అప్పలసూర్యనారాయణ రావు జి. వి. గోపాలకృష్ణారావు, ఎస్. వెంకట్రావు, ఎ. హనుమంతరావు, టి. బసవన్న, సి.

1974 నవంబర్ 5 మంగళవారం	1974 నవంబర్ 6 బుధవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ బ॥ షష్ఠి: రా॥ 11.44 పూర్వాన్ను: రా॥3.37 వర్జ్యం: సా॥ 4.17 నుంచి 5.49 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ బ॥ సప్తమి: రా॥ 9.27 పుష్యమి రా॥ 2.01 వర్జ్యం: ఉ॥ 11.06 నుంచి 12.35 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

పంచాయతీరాజ్

ప్రజల శ్రేయోభివృద్ధికి ఎంత మంచి పథకాన్ని ప్రారంభించ నిద్దాం. అది అసతి కాలంలోనే భ్రష్టుపట్టిపోతున్నది. వ్యక్తుల స్వప్రయోజనాలకు సాధనంగా అది దుర్వినియోగమై పోతున్నది.

సహకార సంఘాల విషయంలో ఇదే జరిగింది; పంచాయతీరాజ్ వ్యవస్థలో సయితం ఇంతే జరిగింది.

పంచాయతీరాజ్‌ను ఉదాత్తమైన ఆశయాలతోనే ప్రారంభించారు. గ్రామ ప్రాంతాల అభివృద్ధిని ప్రజల స్వయంకృషితో సాధించడం ఒక ఆశయం. పరిపాలనా వ్యవహారాలలో ప్రజలకు తాము స్వయంగా పాల్గొంటున్నామనే భావం కలిగించడం, గ్రామ స్థాయిలో నాయకత్వాన్ని పెంపొందించడం మరొక ఆశయం. ఇట్టివే ఏవేవో ఆశయాలతో ఈ వ్యవస్థను ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్‌లో దీన్ని పదిహేనేళ్ళ క్రిందట ప్రారంభించినప్పుడు దేశానికే అది మార్గదర్శకమని ప్రశంసావాక్యాలు వినవచ్చాయి కాని అయిదారేళ్ళయినా గడవకుండానే దీనిపై అంతగాను విమర్శాపరంపరలు కూడా ప్రారంభ మయి దాన్ని ఏ ఆశయాలతో నెలకొల్పారో అవి నెరవేరలేదని అధికారులనుంచి, అనధికారులనుంచి కూడా విమర్శలు వచ్చాయి.

ప్రశాంతంగా వున్న గ్రామాలలో ఈ పంచాయతీ రాజ్ వచ్చి కలతలను, కలహాలను పెంచివేసింది. పంచాయతీలు కొందరు పెత్తందార్లకు జేబు సంస్థలుగా పరిణమించాయి. వాటి నిధులు దుర్వినియోగ మవుతున్నాయి. సర్పంచ్ పదవి మంత్రి పదవిని పోలినంతటి ప్రలోభకరంగా తయారైంది. అధికారపక్షం గ్రామ ప్రాంతాలలో తన పలుకుబడికి ఒక సాధనంగా ఈ వ్యవస్థను వాడుకొంటున్నది. ఇవి పంచాయతీరాజ్‌పై వస్తున్న విమర్శలలో కొన్ని మాత్రమే. అందువల్ల అసలు దీన్ని రద్దుచేయడమే మంచిదని కూడా కొందరి సూచన.

అయితే, పంచాయతీరాజ్‌ను అభిమానించేవారు ఈ అవకతవకలు సక్రమంగా జరుగుతున్నట్టు అంగీకరిస్తూనే, అది విఫలం కావడానికి కొన్ని కారణాలను పేర్కొంటున్నారు. మూడు అంతస్తులుగా నెలకొన్న పంచాయతీరాజ్ సంస్థలకు బాధ్యతలే తప్ప, అధికారాలు లేవని, వాటికి ఆర్థికంగా తగిన వనరులు లేవని, గ్రాంట్లు కూడా సకాలంలో అందడం లేదని, అధికారుల పెత్తనం అధికంగా వుంటున్నదని వారి ఆరోపణ.

ఆ విమర్శలు నిజమే ఈ ఆరోపణలు నిజమే. అయితే, సదుద్దేశంతో ప్రారంభించిన ఒక ప్రయోగాన్ని అర్ధంతరంగా రద్దుచేయడం తగునా? రద్దు చేస్తే దానికి ప్రత్యామ్నాయం ఏమిటి? అవకతవకలుంటే వాటిని తొలగించుకోవచ్చు గదా? ఈ దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఈ దృష్టితోనే అది పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడానికి నిశ్చయించింది. ఇందుకు తగు సూచనలను సేకరించే నిమిత్తం మొన్న విజయవాడలో జరిపినట్టుగా మరి నాలుగుచోట్ల ప్రాంతీయ సదస్సులను నిర్వహిస్తున్నది కాగా, ఇంతకు ముందే శ్రీ వెంగళరావు, శ్రీ నరసింహం కమిటీలు తమ సిఫారసులతో నివేదికలను సమర్పించాయి

ఈ నివేదికలలో సూచించినట్టుగా, పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల విధానంనుంచి వాటికి అదనపు అధికారాలివ్వడం వరకు, అదనపు వనరులు సమకూర్చడం వరకు ఎన్నో సంస్కరణలు జరగవలసి వున్నమాట నిజం అనినీతికి, అధికారదుర్వినియోగానికి ఆస్కారం లేకుండా, సమగ్రమైన పరిశీలన తర్వాత సమచితసంస్కరణలను ప్రవేశపెడినప్పుడు పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్ఠంగా వర్ధిల్లగలదేమో నన్న ఆశ కలుగుతున్నది కాని, ఏ పథకం ఫలితాలైనా దాన్ని అమలు చేసే వారి చిత్తశుద్ధిపై, నీతి నిజాయితీలపై ఆధారపడి వుంటాయన్నదాన్ని ఈ సందర్భంలో మరువరాదు.

గుప్తధనం పట్టివేతకు చర్యలు

శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

మద్రాసు, నవంబరు 4— చిరకాలం వివరీతంగా పెరిగిపోవడానికి కారణమైన గుప్తధనాన్ని వెలికితీసేందుకు ప్రభుత్వం పెద్దచర్యలు తైకొనగలదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ ప్రకటించారు

ఆయన ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఈ విషయంలో ప్రభుత్వం పెద్దచర్యలను ఆలోచిస్తున్నదని అన్నారు

ప్రభుత్వోద్యోగులు అక్రమంగా సంపాదించిన ధనంకూడా గుప్తధనం అనర్థాలలో కలిసిపోయినదని శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.

తెలుగు రచయితకు జాతీయ బహుమతి

న్యూఢిల్లీ నవంబర్ 4— కొత్తగా విద్యార్థులకు సంచేసేవారికి, వ్రాసిన పుస్తకాలకై జాతీయ స్థాయిలో జరిగిన పోటీలో 28 మంది రచయితలకు బహుమతులు లభించినవి. బహుమతి విలువ వెయ్యి రూపాయలు.

తెలుగులో డాక్టర్ ఎ. వి. ఎస్. రామచంద్రరావు వ్రాసిన "కొత్తవాడు" పుస్తకానికి బహుమతి లభించింది

కొల్లేరు అభివృద్ధికై ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు యోచన

కొల్లేటికోట రైతు సదస్సులో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

కొల్లేటికోట, నవంబరు 4— కొల్లేటి సరస్సును అభివృద్ధిపరచడానికిగాను కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయడానికి రాష్ట్రప్రభుత్వం ఆలోచనలోకలదని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీజలగంవెంగళరావు నిన్నఇక్కడ తెలియచేశారు.

ఈ పథకాన్ని ప్రారంభించడానికి ప్రస్తుతానికి పదికోట్ల రూపాయలు వ్యయం కాగలదని అన్నారు. ఈ పథకాన్ని సిఫారసుచేస్తూ కేంద్రానికి పంపామని ఆయన అన్నారు.

కార్పొరేషన్ కొల్లేరులో చేపలు పెంపకం, బాతుల పెంపకంవంటి కార్యక్రమాలకు కూడా ప్రోత్సాహం ఇవ్వగలదని అన్నారు. కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయడంవల్ల కొల్లేరు సమస్య కృష్ణా, పశ్చిమ గోదావరిజిల్లాలకు చెందినా దాన్ని అభివృద్ధి పరచడానికి వీలుగా అన్ని దిపార్టుమెంటులు ఏకమై కంసిలటుగా పని చేయడానికి వీలవుతుందని ఆయన పేర్కొన్నారు.

కొల్లేరు అభివృద్ధికి మాస్టరు ప్లాను రిపోర్టు తయారుచేశామని, దాన్ని సమగ్రంగా సర్వేచేయించడానికి 13 లక్షం రూపాయలు వ్యయంకాగలదని అన్నారు.

మత్స్యపారిశ్రామికులకు సహకార సంస్థలు 43 వున్నాయని, వాటి పట్టేచేపల అమ్మకానికి మార్కెటింగ్ సొసైటీల ఏర్పాటుతోపాటు శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయడం అవసరమని, కొల్లేరులో మత్స్య పరిశ్రమ అభివృద్ధిపరచుటకు 25 ఎకరాలు విస్తీర్ణంగల మొత్తం 40 చెరువులు అవసరమని ఆయన తెలియచేశారు.

కొల్లేరు భూమిని పీదలు వ్యవసాయం చేసుకొనుటకు ఒక్కొక్కరికి రెండున్నర ఎకరాల చొప్పున పంచడంకంటె కార్పొరేషన్ అధీనంలో వుండడం మంచిదని ఆయన పేర్కొన్నారు.

కొల్లేరుకోటలో జరిగిన సమావేశానికి కైకలూరు తాలూకా తాడేపల్లిగూడెం, భీమవరం, ఏలూరు తాలూకాలకు చెందిన వందలాది పీద రైతులు, మత్స్యపారిశ్రామికులు, హరిజనులు, బర్ర దోనెలు, చిన్న ఎత్తవలలో అక్కడకు వచ్చారు.

సమావేశానికి కాసనసభ్యురాలు శ్రీమతి కమ్మిలి మంగితాయారమ్మ అధ్యక్షత వహిస్తూ, కొల్లేరు రైతుల ఇక్కట్లను వివరించి, ప్రస్తుతానికైనా ఉప్పుపెడుసు అర్వింపించాలని అన్నారు పెదఎస్లగాడి వంతెనను త్వరలో తరిచే ఏర్పాటుచేయాలని, అందువల్ల కైకలూరు, ఏలూరు పట్టణాలకు రహదారి ఏర్పడగలదని అన్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ మాగంటి అంకినీడు ప్రసంగిస్తూ, కొల్లేటిలో మూడు సంవత్సరాలనుంచి సరిగాస్వవసాయంసాగడంలేదని, రైతులకు వలయు సకల సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాలని అన్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ మాటాడుతూ, కొల్లేరు సమస్య యావత్ భారత్‌కు చెందినదని, అక్కడ పండే ప్రతి ధాన్యం బస్తా దేశ ప్రజలకు అందగలదని అన్నారు

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ పెద్దింటమ్మ దేవతకు 40 ఎకరాలు వున్నదని ఆ విషయాన్ని కూడ దృష్టిలో వుంచుకొనాలని అన్నారు

రాష్ట్ర మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు మాట్లాడుతూ జిల్లా పరిషత్ వారు కనుక కొల్లేటికోటలో హైస్కూలును ఏర్పాటుచేస్తే తాము అనుమతిని ఇవ్వగలమని అన్నారు.

మంత్రి శ్రీ దసుమోలు వెంకట్రావు మాట్లాడుతూ కొల్లేరు అభివృద్ధికి సమగ్రమైనపథకం అవసరమని విధులను కేటాయించాలని అన్నారు.

న్యాయశాఖమంత్రి శ్రీ అనిఫ్‌పాషా మాట్లాడుతూ మత్స్యపారిశ్రామికుల ఉపాధి కల్పనకు తగుప్రోత్సాహం వహించాలని అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి కొల్లేటికోటకు హైస్కూలును వచ్చే సంవత్సరంనుంచి ప్రారంభించగలమని అన్నారు

కాసనసభ్యులు శ్రీ కమ్మిలి అప్పారావు రైతు సమస్యలను వివరించి 2½ ఎకరాలు కలవారి వద్దనుంచి లెవీ వసూలుచేయరాదని అన్నారు.

హైదరాబాద్‌లో నెయ్యి, వెన్న ఫ్యాక్టరీ

మంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబర్ 4— హైదరాబాద్ పాం ఫ్యాక్టరీలో వెన్న, నెయ్యి విభాగాలను రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి శ్రీ ఎస్ వెంకటరామరెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు.

16 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో ఈ విభాగాలను నెలకొల్పారు.

పాడి ఎకరువుల బ్యాంకులు ఋణాలు ఇచ్చినందువల్ల ఉత్పత్తిదారులు పుష్కలంగా ఉత్పత్తి చేయగల్గుతున్నారని పలితంగా తెలంగాణాలో పాలశీతలీకరణ కేంద్రాలు వెలసి వని మంత్రి అన్నారు.

అయిదు లక్షల 60 వేల 200 లీటర్ల పాలను పొడిగా మార్చే విధిత్తమై ఇంత వరకు విజయవాడకు ఏంపేడం జరిగిందని మేనేజింగ్ డైరెక్టర్ అన్నారు.

నల్గురు బిడ్డలకు విషంపెట్టి తల్లి ఆత్మహత్య

కోయంబత్తూరు, నవంబరు 4— దారిద్ర్యంతో విసుగెత్తి చెందిన మహిళ తన నలుగురు పిల్లలకు విషంపెట్టి తాను కూడా తిన్నది

ఈ విషాద సంఘటన ఇక్కడికు సమీపంలోని పెరూర్ వద్ద ఒక గ్రామంలో మొన్న జరిగింది.

ముగ్గురు పిల్లలు ఆసుపత్రికివెళ్ళి దోవలో చనిపోగా తల్లి కోయంబత్తూరు మెడికల్ కాలేజి ఆసుపత్రిలో మరణించింది

కడసారి బిడ్డ వయస్సు రెండు నెలలు. ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నది.

పాట్నాలో బాష్పవాయుప్రయోగం

(1 వ పేజీ తరువాయి)

శ్రీ సత్యేంద్ర నారాయణ సిన్హాను అరెస్టు చేశారు.

500 మంది పుస్తు ఉరేగింపుకు నాయకత్వం వహించిన శ్రీ సిన్హాను అరెస్టు చేశారు. ఈ ఉరేగింపు ప్రధానమైన ఉరేగింపులో కలవవలసి వుంది.

ప్రధానమైన ఉరేగింపు బెల్లిరోడ్డు, గార్డెన్‌రోడ్డు కూడలిలో చీలిపోయింది. ఇక్కడ పోలీసులు విపరీతంగా లాఠీదాడి, బాష్పవాయు ప్రయోగం చేశారు.

జారిపడిన శ్రీ నారాయణ్

ఈ సందర్భంలో ఏర్పడిన గందరగోళంలో పోలీసులు శ్రీ నారాయణ్‌ను తోశారు. ఆయన పెక్కుమందితోపాటు జారికిందపడ్డారు.

ఉరేగింపులోవిలారు చెదిరిపోయి నప్పటికి శ్రీ నారాయణ్ తన అనుచరులతోకలసి సెక్రటేరియట్ వైపు పురోగమించారు.

గాంధి మైదానంలో విచిత్రంగా ప్రత్యక్షమైన శ్రీ జె. పి.

గాంధిమైదానంలోకి చీమకూడ దొరబడకుండా పోలీసులు గట్టిబందోబస్తు చేసినప్పటికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆకస్మికంగా గాంధి మైదానంలో ప్రత్యక్షమయ్యారు.

శ్రీ నారాయణ్ తన నివాస భవనం నుంచి బయలుదేరి, చుట్టుమార్గంలో పి. ఎన్. కళాశాల వద్దకు వచ్చారు. అక్కడ ఆయన కోసం వేచివున్న అనుచరులతో చేరారు.

పోలీసులు ఆయనను అటకాయించడానికి ప్రయత్నించారు. ప్రదర్శకులు అగ్రహావేశపరులయ్యారు. అప్పుడు శ్రీ నారాయణ్ అధికారుల మధ్య తీవ్రవాగ్వివాదం జరిగింది.

గందరగోళం ఏర్పడడంతో లాఠీఛార్జి జరిగింది.

ఈలోగా శ్రీ నారాయణ్ గాంధి మైదానంలో ప్రత్యక్షమయ్యారు అక్కడనుంచి స్టేట్ బ్యాంకి వరకు ఉరేగింపుకు నాయకత్వం వహించారు.

ప్రదర్శకులసంఖ్య పెరగడంతో పెక్కుసార్లు పోలీసులు లాఠీచార్జి జరిపారు. బాష్పవాయు ప్రయోగం చేశారు.

ప్రదర్శకులు చెదిరిపోయారు. శ్రీ నారాయణ్‌కు ఆయాసంగా వుండడంతో స్టేట్ బ్యాంకి ఆవరణలోకి వెళ్ళారు.

దానితో పోలీసులు శ్రీ నారాయణ్‌ను అరెస్టుచేశారనే భ్రమ కలిగింది.

అరగంట తర్వాత శ్రీ జె. పి. తిరిగి యాత్రను కొనసాగించారు

బాష్పవాయు ప్రయోగంవలన శ్రీ జె.పి. కళ్ళలో నీళ్ళు నిండాయి.

ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తీసుకువెళ్ళి చికిత్స చేశారు.

పాట్నా మెడికల్ కాలేజిలో పరీక్షకు వెళ్ళవలసిందిగా అధికారులు కోరారు. ఆసుపత్రికి వెళ్ళడానికి శ్రీ నారాయణ్ అంగీకరించారని. అయితే ఆయన ఎప్పుడు వెళ్ళేది చెప్పలేదని అధికార ప్రతినిధి అన్నాడు.

లాఠీచార్జీలో శ్రీ జె. పి. కి గాయాలు

రెవిన్యూ భవనం వద్ద జరిగిన లాఠీఛార్జిలో శ్రీ జె. పి. కూడా గాయపడ్డారు.

ఆయనకు భుజంపైన ముంజేతికి, మోచేతికి గాయాలు తగిలాయి

శ్రీ నారాయణ్‌ను పోలీసు లాఠీల నుంచి రక్షించబోయిన జనసంఘం నాయకులు శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ ముంజేయి విరిగింది.

పార్లమెంటు సభ్యులు. పాతకాంగ్రెసు నాయకులు శ్రీ దిగ్విజయసింగ్ కూడా గాయపడ్డారు

పాట్నా బంద్, బీహార్ బంద్

శాంతియుత ప్రదర్శకులపై "అమానుషంగా దాడి" జరిపినందుకు నిరసనగా రేపు పాట్నా బంద్, ఆ మరునాడు బీహార్ బంద్ జరపవలసిందిగా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు పిలుపునిచ్చారు.

ఉరేగింపులోనివారు శాంతియుతంగా వున్నప్పటికి పోలీసులు వారిపై దాడిజరిపి, తనతోసహా పెక్కుమందిని గాయపరచారని ఆయన అన్నారు

బిహార్‌ను విజయవంతం చేయవలసిందిగా ఆయన ప్రజలకు, విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు

హింసాయుత చర్యలకు దిగడం ద్వారా పోలీసులు, పరిపాలన అధికారులు ప్రజలకు ద్రోహం చేశారని, అయినప్పటికీ ప్రజలు శాంతియుతంగా వుండాలని ఆయన విజ్ఞప్తి చేశారు

శ్రీ జె. పి. అరెస్టువార్త: శ్రీ బ్రహ్మానందరెడ్డి ఖండన

న్యూఢిల్లీ, నవంబరు 4— ఢిల్లీ బిహార్ పాట్నాబంద్ సందర్భంలో నిన్న కొన్ని వందలమంది రాజకీయ కార్యకర్తలను అరెస్టుచేయడం గురించి కేంద్ర హోంశాఖ పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అరెస్టును గురించి ఆకాశవాణి ప్రసారంచేసిన వార్త గురించి కొందరు సభ్యులు ప్రశ్నించారు.

ఆ వార్త నిజమేనా అని వారు ప్రశ్నించారు

కేంద్ర హోం మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఈ వార్తను ఖండించినట్లు తెలుస్తున్నది

ప్రసానిలో శ్రీ బి.వి. ఛేదీ

న్యూఢిల్లీ, నవంబరు 4— మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి వి. నరసింహారావు నిన్న ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో సమావేశం జరిపారు తాను కేవలం మర్యాదకోసం ప్రధానితో కలుసుకున్నట్టు శ్రీ నరసింహారావు చెప్పారు.

విజయవాడ సర్వతోముఖాభివృద్ధికి పెక్కు పథకాలు: సన్మానసభలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 4— విజయవాడ పట్టణానికి రాష్ట్రంలో వున్న ప్రాముఖ్యం దృష్ట్యా పట్టణాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దీనిని ఆదర్శప్రాయమైన పట్టణంగా రూపొందించడానికి కృషి చేయగలమని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హామీ ఇచ్చారు.

శ్రీ అనిఫ్ పాషాను మంత్రివర్గంలోకి తీసుకున్నందుకు కృతజ్ఞతగా, పట్టణ ముస్లింల ఆధ్వర్యాన పంచిపేటలో జరిగిన బహిరంగ సభలో నిన్నరాత్రి ముఖ్యమంత్రి ప్రసంగించారు. సభకు మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కె ఎల్ రావు అధ్యక్షత వహించారు

పట్టణంలోని మూడు కాల్వలను చూసిన ఎవరికైనా పట్టణంమీదనే కాక, రాష్ట్రం మొత్తంమీదనే దురభిప్రాయం ఏర్పడుతుందని. అందువల్ల వీటిని సిమెంట్ చేయించి ఉల్లాసంగా తిరగడానికి వీలైన సుందర ప్రదేశాలుగా తీర్చిదిద్దాలని నిశ్చయించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

మొదటగా ఇప్పుడు ఒక కాల్వను అభివృద్ధిచేయడానికి నిశ్చయించినట్టు ఆయన తెలియజేశారు. కాల్వగట్లమీద నివాసం వుంటున్న గుడిసెలవారిని నిరాశ్రయులను చేయకుండా పునరావాసం కల్పించేందుకు 300 ఎకరాలు సేకరించవలసి వున్నదని. కార్యక్రమం పూర్తిఅయిన తర్వాత కాల్వలలో లాంచీల ఏర్పాటుకుకూడా యోచన వున్నదని ఆయన చెప్పారు

ఆదివిరంగా ఇంద్రకీలాద్రి బైపాస్ రోడ్డు సత్వరం పూర్తిఅయ్యేలా చూడగలమని ఆయన హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ఆదర్శం

పట్టణ ముస్లింలు పెద్దఎత్తున అనందోత్సాహాలతో ఇచట జరిపిన సన్మానానికి ముఖ్యమంత్రి కృతజ్ఞత తెలుపుతూ, మత వైషమ్యాలు లేకుండా రాష్ట్రంలోని హిందువులు, ముస్లింలు ఇంతకాలంగా ఒకే కుటుంబంగా జీవిస్తున్నారని. ఇదే ఆదర్శం ఇక ముందు కూడా కొనసాగాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కుల, మత వివక్షలేకుండా అందరికీ సమాన న్యాయం చేకూర్చగలదని ఆయన సభికుల హర్షధ్వానాల మధ్య హామీయిచ్చారు

ఆంధ్రప్రాంతం ముస్లింల చిరకాల వాంఛితానికి అనుగుణంగా యువకుడైన అనిఫ్ పాషాకు మంత్రి పదవి ఇవ్వడం జరిగిందని. అదే విధంగా విజయవాడకు చెందిన మరొక శాసనసభ్యుడు శ్రీ దమ్మాలపాటి రామారావుకు సిటీ కాంగ్రెసు అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగిందని. పట్టణం అభివృద్ధికి విశేష ప్రాధాన్య మివ్వడంవల్లనే ఈ నిర్ణయాలు జరిగాయని. అందరూ కలిసి కృషిచేసి పట్టణాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు

సభకు అధ్యక్షత వహించిన మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్ రావు ప్రసంగిస్తూ పట్టణ అభివృద్ధికి ప్రజల స్వయంకృషికూడా అవసరమని ఎస్తుతిక్లిష్టతిలో కేవలం ప్రభుత్వంపై ఆధారపడడం మంచిది కాదని అన్నారు. మంత్రి శ్రీ అనిఫ్‌పాషాను అభినందిస్తూ, ముందుండు ఉజ్వల భవిష్యత్తు పొందగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు

తొలుత శ్రీ అనిఫ్ పాషా ప్రసంగిస్తూ ఆంధ్రప్రాంతం ముస్లింలకు రాష్ట్ర మంత్రివర్గంలో తొలిసారిగా ప్రాతినిధ్యం యిచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముస్లిం లందరు ఐక్యంగా ఆయన నాయకత్వాన్ని, కాంగ్రెసు పార్టీని బలపరచగలరని హామీ యిచ్చారు. పట్టణ అభివృద్ధికి కాయకష్టులా కృషి చేయగలనని హామీయిచ్చారు

రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ దసుమోలు వెంకటరావు ప్రసంగిస్తూ పట్టణ పంచినీటి పరపరా ఎతకాన్ని, మురుగునీటి పారుదల ఎతకాన్ని, కాల్వలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో ప్రదర్శిస్తున్న ప్రత్యేకమైన ఆసక్తిదృష్ట్యా అందరం సమైక్యంగా ఈ కృషిని కొనసాగించాలని విజ్ఞప్తిచేశారు పట్టణ అభివృద్ధికి డాక్టర్ కె ఎల్ రావు చేపట్టిన ఎతికాలన్నింటినీ పూర్తిచేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

"చోగ్యాల్ విచ్ఛిన్నకర ధోరణులను అరికట్టాలి"

—ఇండియాకు శ్రీ దోర్జీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 4— సిక్కిం ముఖ్యమంత్రి శ్రీ కాజీ లెండప్‌దోర్జీ నేడిక్కడ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్‌తో సమగ్ర చర్చలు జరిపారు. సిక్కింలో ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వం వరిచేస్తున్న తీరుగురించి ఆయన వివరించారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన వ్యవహారాలు నిర్వహించడాన్ని నిరోధించడానికి చోగ్యాల్ ఏ విధంగా ప్రయత్నాలు జరుపుతున్నారో ఆయన తెలియజేశారు.

నిన్న రాత్రి ఇక్కడికి వచ్చిన శ్రీ దోర్జీ భారత రాజధానిలోమూడురోజులు వుంటారు

అయితే చోగ్యాల్ విచ్ఛిన్నకర కార్యకలాపాల పట్ల తన "తీవ్ర అసంతృప్తి"ని వ్యక్తం చేసినట్టు, చోగ్యాల్ "పరతంత్రాలకు స్వస్తిచెప్పడానికి దృఢమైన చర్యను సిక్కిం లో ఇండియా సహాయాన్ని ఆయన కోరినట్టు తెలుస్తున్నది.

ఎదో ఒక విధేశం ప్రోత్సాహంతో చోగ్యాల్ వ్యవహరిస్తున్నట్టు స్పష్టంగా అర్థమౌతున్నదని శ్రీ దోర్జీ స్పష్టంచేసినట్టు కూడా తెలుస్తున్నది.

సిక్కిం ఆర్థిక వ్యవస్థలో కొత్తగా ఏర్పడిన ఎరిణామాల గురించి శ్రీ దోర్జీ వివరీకరించారు ఎరిశ్రమలు, వ్యవసాయం, విద్యారంగాలలో ఇండియా తోడ్పాటును ఆయన అర్థించినట్టు సిక్కింలో పరిపాలనను ఎటిషం చేయడానికి కూడా తోడ్పడాలని ఆయన కోరినట్టు తెలుస్తున్నది

సిక్కిం ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో తోడ్పడడానికి ఇండియా సర్వదా సంసిద్ధం కాగలదని శ్రీ కేవల్‌సింగ్ మిత్ర మంత్రిగా న్యూఢిల్లీని తొలిసారిగా సందర్శించి తనను కలుసుకున్న శ్రీ దోర్జీకి హామీ నిచ్చినట్టు విశ్వసిస్తున్నారు.

సిక్కిం ప్రజల అభివృద్ధికి అనుగుణంగా సక్రమ పరిపాలనను సమకూర్చడంలో ఇండియా పూర్తి సహాయసహకారాలు లభించగలవని శ్రీ కేవల్‌సింగ్ స్పష్టం చేసినట్టు భావిస్తున్నారు.

ఈ సమావేశం అనంతరం ప్రణాళిక మంత్రి శ్రీ డి. పి. ధార్ సిక్కిం ముఖ్యమంత్రి శ్రీ దోర్జీ, ఆయన బృందం గౌరవార్థం విందు చేశారు.

10 కోట్ల విలువగల చేనేత వస్త్రాలు

సౌసైటీలో నిల్వవున్నట్టు శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటన

విజయవాడ, నవంబరు 4— రాష్ట్రంలోని చేనేత సహకార సంస్థలలోను, ప్రాథమిక సంస్థలలోను 10 కోట్ల రూపాయల మేరకు వస్త్రాలు, నూలు నిల్వ ఉండిపోయాయని ఏ. సి. సి. ఎదాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య తెలియజేశారు

నిన్న చేసిన ఒక ప్రకటనలో చేనేత శాఖ మంత్రి శ్రీ కె. పి. కేశవులతో నిన్న రాష్ట్రంలోని చేనే ఎరిశ్రమ సమస్యలను గురించి చర్చించినట్టు తెలియచేశారు. నిష్టమైన ఆర్థిక పరిస్థితులు హోరాహోరీగా ప్రత్తినూలు, మిల్లువస్త్రాల ధరలు తగ్గిపోయి రుష్యాకు ఈ చర్యలు జరిపినట్టు తెలియజేశారు. పెద్దఎత్తున నిల్వలువున్న సౌసైటీలు నష్టపడకుండా నివారించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రికి సూచించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

చేనేత ఎరిశ్రమను ఎదుర్కొంటున్న సమస్యలను విపరంగా విశదీకరించడానికి హైదరాబాద్‌లో త్వరలో కలుసుకోవలసిందిగా మంత్రి చెప్పినట్టు శ్రీ కోటయ్య తెలియచేశారు.

రిపోర్టర్ సత్యం

బరువు తన్నాళ్ళకి బంగారం బిస్కట్లకి ఎదురు అసలు బిస్కట్లకి పట్టుబడ్డాడు. ఎలా వానిని రక్షించండి.

సోవియెట్ యూనియన్‌పై చైనా విమర్శ

హాంకాంగ్, నవంబర్ 4— ఆసియా ఆటంక్లలో నిన్న చైనాప్రతినిధి హువాంగ్ హువా ప్రసంగిస్తూ ఎశ్యిపు ఆసియాయుద్ధం పట్ల సోవియెట్ యూనియన్ అమితి లాభాలు ఆశించినదని. పసిఫిక్ ప్రాంతాన్ని ఆ అమెరికాలో ఆధిపత్యానికి బిత్తర పరచేందుకు ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు.

టైర్ల ఫ్యాక్టరీకి ప్రధానిచే జనవరిలో శంకుస్థాపన

—ముఖ్యమంత్రి ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 4— బంగారు గనిపిడ్డ స్థాపించడమన్న టైర్ల ఫ్యాక్టరీకి వచ్చే జనవరిలో ప్రధాని శంకుస్థాపన చేయించడానికి తలపెట్టినట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న ఇక్కడ చెప్పారు

ఎక్కడ ఫ్యాక్టరీ ఏర్పాటుచేసిన సవ్వాన సమస్యలు ప్రజలంగ్తూ, విజయవాడలో పారిశ్రామికంగా కూడా అభివృద్ధి జరుగుతుందని ఆయన కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు

రాయదుర్గంలో ఫ్యాక్టరీ మరమ్మతు కర్మాగారానికి, ఇబ్రహీంపట్నం ఫర్నీచర్ విద్యుత్కేంద్రం నిర్మాణానికి ఇదివరకే ప్రధాని శంకుస్థాపన జరిపిన విషయాన్ని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు

ఇవేగాక విజయవాడ, గుంటూరుల మధ్య నిశ్శబ్ద విద్యాలయం నెలకొనవున్నదని దాని విస్తరణకు ఉద్దేశించి ఎకరాల భూమి కేటాయించినట్టు ఆయన తెలిపారు.

వార్తలలోని వ్యక్తి

రాజీనామా చేసిన యు. పి. మంత్రి

సాలిగ్రామ్ జైస్వాల్

చిన్న కమతాలపై తాను లోగడ రద్దుచేసిన భూమి శిస్తును తిరిగి విధించాలని యు. పి. ప్రభుత్వం చేసిన నిర్ణయానికి నిరసనగా ఆ ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రి పదవికి శ్రీ సాలిగ్రామ్ జైస్వాల్ చేసిన రాజీనామాచూస్తే

10 లక్షలతో కావలిలో పాలశీతల కేంద్రం

కావలి, నవంబరు 4—ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్రణాళిక కింద కావలిలో పాలశీతల కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం పది లక్షల రూపాయలను మంజూరు చేసినట్టు స్థానిక జిల్లా పెటర్నరీ ఆఫీసరు శ్రీ వి. సుబ్బారావు తెలిపారు.

వచ్చే మార్చి నెలాఖరుకు మూడు లక్షల విలువగల యంత్ర పరికరాలను కొనుగోలు చేస్తారు.

దీనివలన సన్నకారు రైతులు, మేలు జాతి పశువులను పెంచి పోషించి పాల ఉత్పత్తిని పెంచి పాడి పరిశ్రమ ఉపవృత్తిగా వున్నవారికి ఎక్కువ ఆదాయం లభిస్తుందని అధికారి చెప్పారు.

తిరుపతి ప్రాంతంలో ఎక్సైజ్ దాడులు: 15 మంది అరెస్టు

(“ఆంధ్రజ్యోతి” విలేకరి)

తిరుపతి నవంబరు 4—కర్నూలులోని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎ. రఘు పవిత్రమైన తిరుమల క్షేత్రానికి ఎక్సైజ్ నేరాల నిం) విముక్తి కల్పించడానికై తిరుపతి పట్టణం శివారులోని తిరుమల లోను ఒక ఉద్యమాన్ని ప్రారంభించినట్టు ఒక అధికార వార్తద్వారా తెలియవచ్చింది.

ఆయన ఈ సందర్భంలో డివిజనల్ ఉద్యోగులను సంఘటితపరచి కడప, చిత్తూరు ఎక్సయిజ్ సూపరింటెండెంట్లు శ్రీయుతులు జి. తిమ్మయ్యచెట్టి, వి. ఉమా మహేశ్వరరావులతో కలసి కోడు సరిహద్దులలోని సారా బట్టీలపై దాడులు జరిపారు. వీటిలో తయారయ్యే కావుసారాయిని తిరుమలకు వస్తలు చేయడం జరుగుతుందని చెప్పడుతున్నది. వారు తిరుమల కొండలపై వుండే అడవులలోని మారుమూల ప్రాంతాలలో కూడ అధికసంఖ్యలో కావు సారా ఉత్పత్తి కేంద్రాలు (20 వరకు) వున్నట్టు ఈ దాడులలో కనుగొన్నారు.

ఎక్సయిజ్ అధికారులు దేశంలో తయారైన 72 క్వార్టర్స్ విదేశీమద్యం, 40 లీటర్ల కావుసారాయిని, 5160 లీటర్ల సారాదీటను స్వాధీనం చేసుకొని 15 మందిని అరెస్టు చేశారు

ఈ మధ్య జరిగిన ఎక్సయిజ్ దాడులలో ఇదే పెద్దది అని భావించబడుతున్నది.

వచ్చే జనవరి నెదవతేదీన నాగపూరులో జరగనున్న ప్రపంచ హిందీ సదస్సు జాతీయ సంఘానికి అధ్యక్షులుగా వుండడానికి ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. జెట్టి అంగీకరించినట్టు న్యూఢిల్లీ వార్త.

‘బీహార్ ఉద్యమాన్ని వ్యతిరేకించండి’

రాజమండ్రి సభ విజ్ఞప్తి

రాజమండ్రి, నవంబరు 4— మొన్న ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాన్ని సమర్థించవలదని విద్యార్థులు, యువకులు, ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ తీర్మానం ఆమోదించారు. శ్రీ నారాయణ్ ఉద్యమంలో అభివృద్ధి లక్ష్యంగాని, ఆర్థికాభివృద్ధి నిరోధకులకు గాని లేవని, అభివృద్ధి నిరోధకులకు ఆ ఉద్యమం సాయపడుతుందని వక్తలు ఉద్ఘాటించారు.

స్థానిక విక్రంహాల్‌లో జరిగిన ఈసభకు కాంగ్రెస్, సి.పి.ఐ. లు సంయుక్తంగా ఏర్పాటు చేశారు.

శ్రీ ఎ.వి. రమణయ్య అధ్యక్షత వహించారు. ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి, బ్రహ్మానందం ప్రసంగించారు.

రాష్ట్ర భారతీయ లోక్‌దళ్

శ్రీ గౌతు లచ్చన్న అధ్యక్షతన ఏర్పాటు

(“ఆంధ్రజ్యోతి” విలేకరి)

నెల్లూరు, నవంబరు 4—బంధు ప్రీతి, లక్షిత పక్షపాతం, లంచగొండితనం కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యలక్షణాలైనందున పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. ఎల్. సోంధీ మొన్న స్థానిక మునిసిపల్ మార్కెట్ వద్ద భారతీయ లోక్‌దళ్ రాష్ట్ర మహాసభల సందర్భంగా జరిగిన సభలో నిశితంగా విమర్శించారు.

శ్రీ సోంధీ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ స్వతంత్రమయిన, సమగ్రమయిన, సంపూర్ణమయిన, స్వేచ్ఛాయుతమయిన భవిష్యత్తుకొరకు మరొక విప్లవం రావలెనన్నారు.

సభలో శ్రీ గౌతు లచ్చన్న ఉన్నన్నిస్తూ దేశంలో న్యాయం నిలవవలెనన్నా, ప్రజాస్వామ్యం వర్ధిల్లవలెనన్నా, దర్మం జయించవలెనన్నా బీహార్ ఉద్యమం విజయవంతం కావలెనని, అయితీరుతుందని అన్నారు.

సభలో సర్వశ్రీ యలమంచిలి శివాజీ, భీమారావు, వడ్డెశోభనాద్రీశ్వరరావు ప్రభృతులు కూడా ప్రసంగించారు.

బహిరంగ సభకు ముందు ప్రతినిధుల సమావేశంజరిగింది. శ్రీ జాష్టి శివప్రసాద్ స్వాగతం పలికారు. శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు అధ్యక్షత వహించారు. శ్రీ సోంధీ సమావేశాన్ని ప్రారంభించారు. శ్రీ దనెంజల నరసింహం, శ్రీ పి. సుందర సేన్ తదితరులు మాట్లాడారు.

రాష్ట్ర లోక్‌దళ్ అధ్యక్షులుగా శ్రీ గౌతు లచ్చన్న, ఉపాధ్యక్షులుగా శ్రీ సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి; ప్రధాన కార్యదర్శులుగా శ్రీ సుంకర సత్యనారాయణ, శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి, కోశాధికారిగా శ్రీ నిమ్మగడ్డ సాంబశివరావు, మరి 14 మంది కార్యవర్గ సభ్యులతో అడ్‌హాక్ కమిటీని ఎన్నుకొన్నారు.

శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు అధ్యక్షులు, శ్రీ దాసులూరి సోమశేఖరరావు కార్యదర్శిగా మరి 22 మంది కార్యవర్గ సభ్యులతో గుంటూరు జిల్లా అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేశారు.

కరవుభత్యం పెంపు కోర్కెపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లిప్తత

శ్రీ శ్రీరాములు విమర్శ

హైదరాబాదు, నవంబరు 4— కర్ణాటకలో వలె, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకూడా ఉద్యోగులకు కరవుభత్యం పెంచాలని ఆంధ్రప్రదేశ్ నాన్-గెజిటెడ్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు విజ్ఞప్తి చేశారు.

శ్రీ శ్రీరాములు ఒక ప్రకటన చేస్తూ, కర్ణాటకలో పోలిస్తే, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి మెరుగైన స్థితిలో వున్నప్పటికీ ఉద్యోగుల కోర్కెను ప్రభుత్వం అంగీకరించకపోవడాన్ని ఆయన విమర్శించారు.

నగరభత్యం హెచ్చింపును ఇటీవల ప్రకటిస్తూ, ఉద్యోగులు అడగకముందే సౌకర్యాలు కల్పించడం తమ పద్ధతిగా ముఖ్యమంత్రి ఇటీవల చెప్పిన విషయంవల్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు.

అయితే ఈ విధంగా హెచ్చించిన నగరభత్యం ఉద్యోగులకు చేరలేదని, మరో సంవత్సరానికి కూడా చేరదోదని ఆయన అన్నారు. హెచ్చించిన మొత్తాన్ని అంతటినీ ఆదనపువేతనాల నిర్బంధ డిపాజిట్ పథకం కింద రిజర్వు బ్యాంకుకు జమకట్టారని, ఈ విధంగా జరుగుతుందని తెలియకనే రాష్ట్ర ప్రభుత్వం చేసిందా లేక ప్రజలను తప్పుత్రోవ పట్టించడానికి హెచ్చిస్తున్నట్టు ప్రకటించడం జరిగిందో తమకు అర్థం కావడం లేదని అన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రోద్యోగుల మధ్య కరవుభత్యం వ్యత్యాసం 31 నుంచి 90 రూపాయల వరకు వుందని ఆయన చెప్పారు. ఆరవ ఆర్థిక సంఘం 275 (1) నిబంధన కింద ఐదవ ప్రణాళిక కాలానికి 205.95 కోట్లు గ్రాంటు ఏర్పాటు చేసిందని, ఇందులో 112.28 కోట్లు రాష్ట్ర ఉద్యోగుల జీవన వ్యయం పెరుగుదలకు అనువుగా చెల్లించడానికి ఉద్దేశించినట్టిదని ఆయన చెప్పారు.

పరిపాలనా ప్రమాణాలకు సంబంధించి, అన్ని రాష్ట్రాలకన్నా ఆంధ్రప్రదేశ్ వెనుకబడి వున్నదని ఆర్థిక సంఘం అభిప్రాయపడి, ఈ ప్రమాణాల పెంపుకు రాష్ట్రానికి ఆదనంగా 54.33 కోట్లు కేటాయించిందని శ్రీ శ్రీరాములు తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం సంతృప్తికరమైన ఆర్థిక పరిస్థితిలో వుంది. కేంద్ర సహాయం అందుకున్న స్థితిలో కూడా ఉద్యోగుల కోర్కెలను వట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.

కాకినాడ రిజిస్ట్రార్ ఆఫీసులో కోర్టు ఫీజు స్టాంపుల కౌంటర్

(“ఆంధ్రజ్యోతి” విలేకరి)

కాకినాడ, నవంబరు 4— స్థానిక జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో జుడిషియల్, నాన్-జుడిషియల్ స్టాంపుల అమ్మకం కౌంటర్‌ను ప్రిన్సిపల్ సబ్‌రిజిస్ట్రార్ శ్రీ ఎన్. డి. ఎట్నాయక్ మొన్న ప్రారంభోత్సవం చేశారు. జిల్లా ట్రెజరీ ఆఫీసరు శ్రీ కె. హనుకొండలేశ్వరుడు అధ్యక్షత వహించారు.

జిల్లా రిజిస్ట్రార్ శ్రీ కె. వెంకటేశ్వరరావు స్వాగతం చెబుతూ, నాన్‌పోస్టల్ స్టాంపులు రిజిస్ట్రేషన్ ఆఫీసర్ల ద్వారా అమ్మే పథకాన్ని ప్రయోగాత్మక ప్రాతిపదికపై ఎట్చిన గోదావరి జిల్లాలో తొమ్మిది ఆఫీసులలో 1973 జూన్‌లో ప్రవేశపెట్టినట్టు చెప్పారు. ఈ పథకం విజయవంతమైందన్నారు.

మొన్న కాకినాడ, రాజమండ్రి, అమలాపురంలలో ఈ కౌంటర్లను ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద 35 కౌంటర్లు తెరచినట్టు కూడా చెప్పారు.

కాకినాడలో కొత్త డిగ్రీ కాలేజి

ఇక్కడ బడియల్ డిగ్రీకాలేజి పేరుతో డిగ్రీకళాశాలనేర్పాటుకు ఆంధ్రయూనివర్శిటీ అనుమతించినట్టు కాలేజి కరస్పాండెంట్ డాక్టరు ఎన్. ఎస్. ఆర్. శాస్త్రి తెలియచేశారు.

శ్రీకాకుళంలో స్టాంపుల విక్రయ కేంద్రం

జుడిషియల్, నాన్ జుడిషియల్ స్టాంపులు, కోర్టు ఫీజు స్టాంపులు, అమ్మే కౌంటర్ ఇక్కడి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో మొన్నటి నుంచి ప్రారంభమైంది.

కొత్తపేటలో శ్రీ ఎం.వి.ఎస్. సుబ్బరాజుకు సన్మానం

కాకినాడ, నవంబరు 4— మొన్న కొత్తపేటలోని జిల్లా పరిషత్తు హైస్కూల్‌లో జరిగిన సన్మాన సభలో శాసనమండలి సభ్యుడు శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు సేవలను పలువురు వక్తలు శ్లాఘించారు. శ్రీ సుబ్బరాజు గౌరవ సూచకంగా ప్రచురించిన గౌతమివాణి ప్రత్యేక సంచికను ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఆవిష్కరించారు. జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. వి. పి. వి. కె. సత్యనారాయణరావు అధ్యక్షతవహించారు.

గ్రామ సర్పంచ్ శ్రీ వి. సత్యనారాయణ, శ్రీ కె. సత్యనారాయణ, శ్రీపాద శ్రీరామమూర్తి స్వాగతోపన్యాసాలుచేశారు. తనకు జరిగిన సన్మానానికి శ్రీ సుబ్బరాజు కృతజ్ఞతలు తెలిపి, తగిన రీతిన సమాధానం చెప్పారు.

సంగ్రహ వార్తలు

దక్షిణాఫ్రికాతో ఒప్పందం రద్దుపై కన్సర్వేటివ్‌ల విమర్శ

లండన్, నవంబరు 4—దక్షిణాఫ్రికాతో సైమన్స్ టౌన్ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలన్న లేబర్ ప్రభుత్వం నిర్ణయం కన్సర్వేటివ్‌పార్టీ తీవ్ర విమర్శకు గురి అయింది.

ఈ ఒప్పందం రద్దు జరగబోదని విల్సన్ ప్రభుత్వం ఇంతవరకు ఖండించలేదు.

ఇండొనీసియాతో సోవియెట్ సంబంధాల అభివృద్ధి

జకార్తా, నవంబర్ 4— ఆసియాలో శాంతి భద్రతల పటిష్టత, అంతర్జాతీయ పరిస్థితికి అనుగుణంగా ఇండోనీసియాతో సంబంధాలు అభివృద్ధి చేసుకోవాలన్నదే సోవియెట్ ఆకాంక్ష అని అధ్యక్షుడు సుహార్తో ఇండోనీసియా అధ్యక్షుడు సుహార్తోకు పంపిన సందేశంలో పేర్కొన్నారు. 1965 తర్వాత తొలిసారిగా ఇక్కడకు వచ్చిన రష్యన్ బృందం ద్వారా పొద్గార్నీ తమ సందేశం పంపారు.

సిడ్నీలో సోవియెట్ దౌత్యవ్యవహర్తల వివాదం

సిడ్నీ, నవంబర్ 4— సోదాకు నిరాకరించిన పలువురు సోవియెట్ దౌత్యవ్యవహర్తలు ఇవరిని విమానం ఎక్కనివ్వడానికి పైలట్ నిరాకరించిన పరిణామం, వారిరువురు ఇక్కడ నిరిచిపోయారు. వారు అనంతరం థాయ్ విమానంలో బాంగ్‌కాక్ వెళ్ళారు.

నవంబరులో ఇరాన్‌షా సోవియెట్ పర్యటన

మాస్కో, నవంబరు 4—నవంబరు రెండవ అర్ధభాగంలో ఇరాన్‌షా, సోవియెట్ యూనియన్‌లో సుహృద్భావ పర్యటన జరపనున్నట్టు టాస్ తెలియజేసింది.

ఉపాధ్యక్షుడుగా రాక్‌ఫెల్లర్ ధ్రువీకరణ సమస్య

వాషింగ్టన్, నవంబరు 4— ఈ సంవత్సరం ముగిసేలోగా నెల్సన్ రాక్‌ఫెల్లర్‌ను ఉపాధ్యక్షుడుగా కాంగ్రెసు ధ్రువీకరించనట్టయితే అది నైతికంగా సమర్థనీయం కాబోదని ప్రెసిడెంట్ జెరాల్డ్ ఫోర్డ్ ప్రధాన సలహాదారు రోనాల్డ్‌రమ్స్‌ఫీల్డ్ అన్నారు.

అంగోలాలో కొత్తగా అల్లరు

జోహాన్స్‌బర్గ్, నవంబరు 4— అంగోలాలో కొత్తగా జాతివివక్షతకు సంబంధించి అల్లర్లు ప్రారంభమైనట్లు దక్షిణాఫ్రికా రేడియో విన్న ప్రసారం చేసింది. పల్లాడిక్విడి బ్రహంకాలోని గృహాలను వల్లజాతివారు ధ్వంసం చేసినట్టు రేడియో పేర్కొన్నది.

అరాఫాత్‌తో రాజీ: జోర్డాన్ రాజు హుస్సేన్ ప్రకటన

న్యూయార్క్, నవంబరు 4— పాలస్తీనా విమోచన సంస్థ అధినేత యాసర్ అరాఫాత్‌తో రాజీపడుదుమన్నానని పాలస్తీనా ప్రవాస ప్రభుత్వాన్ని గుర్తించగలనని, అమ్మాన్‌కు వచ్చే పాలస్తీనా ప్రతినిధికి అధికార హోదాలో స్వాగతం చెప్పగలనని జోర్డాన్ రాజు హుస్సేన్ చెప్పాడు.

మునిసిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ తేదీలలో మార్పు

(ఆంధ్రజ్యోతి విలేకరి)

పొన్నూరు, నవంబరు 4 — రాష్ట్రంలోని 80 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరపడానికి ఇంతకుముందు చేసిన ప్రభుత్వ ప్రకటనలో తెలిపిన నామినేషన్ల స్వీకరణ తేదీలను డిసెంబరు 2, 3, 4 తేదీలకు బదులు నవంబరు 25, 26, 27 తేదీలకు మారిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజా ప్రకటన చేసింది.

మునిసిపల్ ఎన్నికల పోలింగుకు నిర్ణయించబడిన తేదీలో మార్పులేదు. ఓటర్ల తాలికాలను నవంబరు 12న ప్రకటిస్తారు. 25వ తేదీనుంచి 27వ తేదీవరకు నామినేషన్లు స్వీకరిస్తారు. వచ్చేనెల 27న పోలింగు జరుగుతుంది.

28వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని దానిలో తెలుపబడింది.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కార్మిక శాఖ సహాయమంత్రి శ్రీ ప్రభాస్ భట్టాచార్య నవంబర్ మూడవ తేదీన మాట్లాడుతూ, కేరళ వ్యవసాయ కూలీల ఉద్యమం పద్దతిలో ఒక బిల్లును ప్రతిపాదించడానికి తమ ప్రభుత్వం సంకల్పించినట్టు తెలియజేశారు.

టెండరు నోటీసు

ది. 9-12-74 వ తేదీ సాయంత్రము 4-00 గంట వరకు 60 (అరువది) ఎమ్మెలు గాని అంతకు తక్కువగాని మంచి పరిగడ్డి కొనుగోలు నిమిత్తము సీలుచేసిన పెండ్లు ఈ క్రింది సంతకము చేసినవారిచే తీసుకొనబడును.

పెండరు ఫారములు, ఇతర వివరములు రు. 4-00 (నాలుగు రూపాయలు) మాత్రము చెల్లించి ఈ క్రింది ఆఫీసునుండి పొందవచ్చును.

ప్రిన్సిపాల్.

గ్రామీణవృత్తి అధికారుల శిక్షణ కేంద్రము, బాపట్ల.

తూర్పుగోదావరి గ్రంథాలయ సంస్థకు సొంత భవనం

నిర్మాణానికి అనుమతిలో ప్రభుత్వ జాప్యం

కాకినాడ, నవంబరు 4— తూర్పుగోదావరి గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం ఇటీవల ప్రెసిడెంటు శ్రీ కె. వి. కొండలరావు అధ్యక్షతన జరిగినది.

శ్రీ కొండలరావు మాట్లాడుతూ, జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థలపేకరణ జరిగిందని, స్థలం ఖరీదును కూడా చెల్లించామని, కాని పేర్పిడీస్ తయారు చేయడానికి ప్రభుత్వం నుంచి ఇంకా అనుమతి రాలేదని, భవన నిర్మాణానికి ఎస్టిమేట్సు నయితం తయారుచేయించి మూడునెలల క్రితమే ప్రభుత్వానికి పంపినా ప్రభుత్వం సమీక్యతర్యత తీసుకొనకపోవడం అనవసర కాలయాపన జరుగుతున్నదని తమ విచారాన్ని వెలిబుచ్చారు.

పంచాయతీలు చెల్లింపవలసిన లైబ్రరీ పెన్సును బకాయిలతోసహా త్వరలో నే చెల్లించేందుకు గట్టివర్యలను తీసికోగలమని డి. పి. ఓ. హామీ ఇచ్చారు.

అంగర, టి. కొత్తపల్లి, యు. కొత్తపల్లిలో గ్రంథాలయాలను స్థాపించాలని వీరు నిర్ణయించారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థకు ఇప్పటివరకు అధ్యక్షులుగా వున్నవారి చిత్రాలను ఆవిష్కరించడానికి కూడా వీరు తీర్మానించారు.

రాజమండ్రి రైలు-రోడ్డు బ్రిడ్జి

రాష్ట్రపతిచే నవంబర్ 20వ తేదీన ప్రారంభం

(“ఆంధ్రజ్యోతి” విలేకరి)

రాజమండ్రి, నవంబరు 4— రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఈ నెల 20 వ తేదీ ఉదయం 8-30 గంటలకు ఇక్కడ రైలు-రోడ్డు బ్రిడ్జికి రాజమండ్రి వైపున ప్రారంభోత్సవం చేస్తారు. రైల్వే విభాగానికి కొవ్వూరు వైపున తొమ్మిది గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఆతర్వాత రాజమండ్రిలో బహిరంగ సభలో ప్రసంగించి, మధురపూడి నుంచి విమానంలో హైదరాబాదు వెడతారు.

రైల్వే ప్రారంభ ఉత్సవం, బహిరంగ సభలో రైల్వే బోర్డు చైర్మన్ శ్రీ జెరీ కూడా పాల్గొంటారు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. రంగాచారి రాజమండ్రి వైపున ఏర్పాట్లు చూస్తున్నారు.

పల్లెలు-బస్తీలు

విజయనగరంలో స్టాంపుల విక్రయం కౌంటర్ ప్రారంభం

విజయనగరం, నవంబరు 4—ఇక్కడి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో మొన్న స్టాంపుల విక్రయం కౌంటర్‌ను సబ్ కలెక్టరు శ్రీ వి. పి. జున్వారి ప్రారంభించారు.

సబ్‌రిజిస్ట్రార్ శ్రీ జి. రామలింగస్వామి కౌంటర్ ప్రారంభించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

రిజిస్ట్రేషన్, స్టాంపులు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కె. బాబూరావు కౌంటర్ పనిచేసే తీరును వివరించారు.

కొలుపుల జిల్లా రిజిస్ట్రార్ శ్రీ కె. అవధాని స్వాగతం పలికారు. సబ్-రిజిస్ట్రార్ శ్రీ ఎస్. ఎస్. శర్మ ప్రసంగించారు.

వరంగల్‌లో కొత్త సినిమా థియేటర్ ప్రారంభం

వరంగల్, నవంబరు 4— ఇక్కడ కొత్తగా నిర్మించిన సినిమా థియేటర్ ‘కృష్ణ కళామందిర్’ను జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. బలరామ్ ఒకటవ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ప్రాజెక్టుకు వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ రామిని మృత్యుంజయలింగం స్విచ్ ఆన్ చేశారు.

అంతకుముందు థియేటరు యజమాని శ్రీ వై. కృష్ణమూర్తి, మేనేజరు శ్రీ ఎం.ఎ. సామాద్, శ్రీ వి. కనకయ్య ఆహ్వానితులను స్వాగతం చెప్పారు.

ఈ కొత్తథియేటరు ప్రారంభంతో వరంగల్‌లో థియేటర్ల సంఖ్య 14 కు పెరిగింది.

ఒంగోలులో చర్మం ముడి సరకు అమ్మకం కేంద్రం

ఒంగోలు, నవంబరు 4— ఇక్కడి ముడి వస్తువుల మార్కెటింగ్ కేంద్రానికి స్థానిక చర్మకార కార్మికుడు శ్రీ డి. బెల్లంరాజు మొన్న ప్రారంభోత్సవంచేశారు. అమ్మకం కౌంటర్‌కు డి. ఆర్. ఓ శ్రీ పి. వి. వరాహ్ ప్రారంభోత్సవంచేశారు. ఈ కేంద్రం 25 వేల రూపాయలవిలువైన సరకుతో ప్రారంభించారు. సరకును రాష్ట్ర చర్మకార పరిశ్రమల అభివృద్ధి సంస్థ సరఫరా చేసింది.

ఈ సందర్భంగా జిల్లాకలెక్టరు శ్రీ ఎన్ నారాయణన్ ప్రసంగిస్తూ, చర్మకారకార్మికులకు ఉపయోగపడే ఈ కేంద్రాన్ని ప్రోత్సహించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. పరిశ్రమల శాఖ ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్నది.

చింతపల్లిలో యువజన శిబిరం

హైదరాబాద్, నవంబర్ 4—దేశంలో జరిగిన అక్రమ రవాణా పెరుగుదల గురించి రైతు యువకులకు వివరించడానికై పోరాడు యువకర్షకుల సంఘం సభ్యులు గత నెల 25, 26 తేదీలలో కరీంనగర్ జిల్లా చింతపల్లిలో యువజన శిబిరాన్ని నిర్వహించారు.

శిబిరంలో జరిగిన సమావేశాలలో సంఘ అధ్యక్షుడు శ్రీ కె. రాజశేఖర్ తదితర ప్రముఖులు ప్రసంగించారు.

నిజామాబాద్‌లో జిల్లా సాంఘిక సంక్షేమం సెమినార్

(“ఆంధ్రజ్యోతి” విలేకరి)

నిజామాబాద్, నవంబరు 4 — ఇటీవల ఇక్కడ రెండు రోజులపాటు జిల్లాస్థాయిలో జరిగిన నిజామాబాద్ జిల్లా సాంఘిక సంక్షేమం సెమినార్‌ను రాష్ట్రమంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రారంభిస్తూ ఈ సెమినార్‌ను ఏర్పాటు చేయడానికి నిజామాబాద్ కలెక్టరు తీసుకున్న చర్యల గురించి ప్రస్తావించి ఆయనను అభినందించారు. జిల్లాస్థాయిలో సాంఘిక సంక్షేమం సెమినార్ జరుపుకున్న మొదటిజిల్లా ఇదేనని ఆయన అన్నారు.

ఈ సెమినార్‌లో జరిగే చర్చలు రేపటి వ్యాసాలు నివేదికలను చక్కగా పుస్తక రూపంలో అచ్చువేయించాలని అధికారులకు సూచించారు. పుస్తక ప్రతులను మిగతా జిల్లాలకు పంపిస్తే జరిగిన ఆ జిల్లాలవారు కూడా ఇదేవిధంగా సెమినార్‌లు ఏర్పాటు చేయడానికి కలుగుతుందన్న అభిప్రాయాన్ని మంత్రి వ్యక్తం చేశారు.

షెడ్యూల్డుతెగలు, సంచార జాతులు గుర్తించబడిన జాతులకు ప్రయోజనం కల్పించడానికి ప్రభుత్వం నిశ్చయించిందన్నారు. మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి తమ శాఖ చేపట్టిన పథకాలు కార్యక్రమాల గురించి వివరించారు.

సదస్సులో శాసనసభ్యుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి (బోధన్) జిల్లా రెవిన్యూ ఆఫీసర్ శ్రీ జె. హరినారాయణ, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ కె. ఆర్. రాజారెడ్డి, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వీర భద్రరావు, గిర్రాడ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ హర్షచంద్రరావు, శ్రీ ఎ. రఫీక్ (ఎం.ఎల్.సి.) శ్రీ కె. రాజారెడ్డి (కామారెడ్డి సమితి అధ్యక్షులు) శ్రీ పిడుమర్తి రెడ్డి (ఆర్మూర్ సమితి అధ్యక్షులు) శ్రీయుతులు తారకం రామారావు (న్యాదువాదులు) వివిధ అంశాలపై ప్రసంగించారు.

సదస్సుకు శ్రీ ఎం. రామగోపాల్ రెడ్డి (ఎం.పి.) అధ్యక్షత వహించారు.

నిడదవోలు

నిడదవోలు, నవంబరు 4— నిడదవోలులో సైకిల్‌గేర్ కేడలు ఉత్పత్తి చేసే శ్రీ విజయ ఎంటర్‌ప్రైజెస్ టీ. టీ. పేర్, పండిట్ లిమిటెడ్ పద్రాయరు చెందిన శ్రీ ఆర్.ఎస్. ప్రసాదు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఇ. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సంస్థ మేనేజింగ్ పార్టనర్ శ్రీ సి. టి. దేవర స్వాగతం పలికారు. శ్రీ డి. నరసింహం వందన సమర్పణ చేశారు.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

పెట్టనైర్స్ తయారుచేయు ఒక పెద్ద సంస్థ ఆంధ్ర మరియు తెలంగాణా ప్రాంతాలలో ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లను నియమించుటకు ఆసక్తి కలిగివున్నారు. పూర్తి వివరములతో బాక్స్ నెం. 142, C/o ఆంధ్రజ్యోతి, విజయవాడ-10 కు వ్రాయండి.

WANTED FINANCE

ఆంధ్రప్రదేశమున స్థాపించనున్న చిన్న కాగింపు మిల్లునకు పెట్టుబడి పెట్టగల భాగస్థులు ఒకరిద్దరు కావలెను. రు. 60 లక్షల కంపెనీ-గవర్నమెంటు సహాయం వుంది. తక్షణం వ్రాయండి. చిరునామా: Mr. K.J. Prithiviraj, 1030/G. Vinobanagar, Hubli-Post Karnataka State.

ప్రకటన

కృష్ణాజిల్లా, నందిగామ తాలూకా నందిగామ పంచాయతీ సమితికి చెందిన పాత కాగితములు ది 11-11-74 మధ్యాహ్నము 3 గంటలకు నందిగామ పంచాయతీ సమితి కార్యాలయములో బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే లేదా, వారిచే అధికారము పొందిపబడిన వారిచే బహిరంగ వేలములో అమ్మబడును. పాటలో పాల్గొనదలచినవారు రు. 20-00లు ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవలయును. వాట తాలూకు సొమ్ము మొత్తము పాట కొట్టివేసిన 48 గంటల లోపు చెల్లించి పాత కాగితములు పాట భాయపరచబడినదని తెలిపిన 3 రోజుల లోపల తీసుకొని వెళ్ళవలయును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం) ఎం. అబ్రహం
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్, నందిగామ.

ఉద్యోగులు కావలెను

వ్యవసాయ సహకార లాభదాయక పథకం

వ్యవసాయ సహకార లాభదాయక పథకము క్రింద పని చేయుటకు చిత్తూరు నకు సమీపమున 10 మైళ్ళ దూరములో చిత్తూరు-అవల్‌కొండ చార్లంలో మహాదేవ మంగళం ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రము దగ్గర కల 70 ఎకరాలలో ప్రతి పొగాకు, చెఱకు పండించుటలో నేర్పుగల వ్యవసాయ ఎటుభద్రులైనా సరే, లేదా రిటైరైన ఆయా పంటలలో ప్రత్యేకానుభవం నవచాదించినవారైనా సరే ఉద్యోగాలకు అప్లై చేయవచ్చును.

మరియు ఆ క్షేత్రంలో పౌల్ట్రీఫారం నడిపేందుకు ఒక డాక్టరుకూడా అవసరం.

ప్రతి పంటకు	పొలం	20 ఎకరాలు
పొగాకు	,,	20 ఎకరాలు
చెఱకు	,,	20 ఎకరాలు
పౌల్ట్రీ ఫారం	,,	10 ఎకరాలు

వ్యవసాయ క్షేత్రానికి అవసరమైన కరెంటు, మోటారు వసతులున్నవి.

1. ఉద్యోగులకు సమగ్రమైన వసతి, గల్సగృహములు వ్యవసాయ క్షేత్రమందే కలవు.
2. లాభ పోకలకు ఒక్కొక్కరికి మోటార్ సైకిల్ ఇవ్వబడును.

జీత-బత్తెములు

1. రాగల ఆదాయంలో ఖర్చులు పోను 30 శాతము ఆదాయము ఇవ్వబడును.
2. అవసరమైన చుండుగాని కొంత అడ్వాన్సు పైకం ఇవ్వబడును.
3. పౌల్ట్రీ ఫారానికి అలాటిమెంట్ పనతు ఇవ్వబడు.

స్వతంత్రంగానే జీవించాలనే వ్యక్తులు మెరవరికైనా ఇది నచ్చిన, క్రింది వారిని సంప్రదించవలసిందిగా కోరుతున్నాం.

వి. సుబ్రహ్మణ్యంశెట్టి,
ప్రొప్రైటర్,
సీతారామ అగ్రికల్చరల్ ఫారం,
11-8-11, పాత కచ్చేరి పీఠి, చిత్తూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ నెల్లూరు

సౌత్ డివిజన్

వేలము నోటీసు

నెల్లూరు సౌత్ డివిజన్‌లోని నెల్లూరు రేంజ్‌లోని ఎవక మరియు యూకలిప్టస్ స్టాంపేజ వనం కూపులు మరియు నెల్లూరు, వెంకటగిరి తాలూకాలు పత్యవీడు శేషాల బీటులు యూకిల్లుమేజేసిన 197 వ

మరణము

నా భాగస్వామి, నాయనమ్మగారు 26-10-74న పరమపదించినారు. మా చర్లలోని వారి స్వంత గృహమందు 6-11-74న నాచే పెద్దకర్మ జరుపబడును. బంధు మిత్రులకు తెలియపర్చబడినది.

యస్.యం.కె. మూర్తి

వేలం నోటీసు

తి. 30-11-1974 వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు ఒక దున్నపోతు, రెండు ఆవులు మరియు 5 గేదెలు బహిరంగముగా వేలము వేయబడును. పూర్తి వివరములను ఈ క్రింది అడ్రసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

ప్రిన్సిపాల్,
గ్రామాభివృద్ధి అధికారుల శిక్షణ కేంద్రము,
బాపట్ల. (గుంటూరు జిల్లా)

గుర్తుంచుకోండి.

'సత్యానికి సంకెళ్ళు'

విడుదల సందర్భములో అందుల అభిమాన అందాల నాయిక

కుమారి వాణిశ్రీ

సమర్పించు

ప్రత్యేక రేడియో కార్యక్రమాన్ని వివిధ భారతి విజయవాడ-హైద్రాబాద్ కేంద్రములలో నేటి రాత్రి గం॥ 9-30 లకు వినండి. మరచి పోవద్దు.

లక్ష్మీ చిత్ర వారి

సత్యానికి సంకెళ్లు

శ్రీ, శ్రీనివాస్ ప్లే దర్శకత్వం:
కె. యస్. ప్రకాశరావు,
నిర్మాతలు వి. రామకృష్ణారావు అర్ ఏకాంబరం
—విజయ రంగనాథ్

ఆత్రేయపురం గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

[illegible] గోదావరి జిల్లా కొత్తపేట తాలూకా ఆత్రేయపురం గ్రామ పంచాయతీ [illegible] ఈ దిగువ తెలుపబడిన టెండర్లు పంచాయతీ రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల నుండి [illegible] చేయబడినవి గరిష్ఠమైనవి లేదా వారి అనుమతి పొందిన మరియు కరిచేగాని [illegible]-11-74 వ తేదీ సాయంత్రము గం॥ 3.00 వరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రము గం॥ 3-30 లకు హాజరుకాబడిన టెండరుదార్ల సమక్షంలో తెరవబడును [illegible] టెండరుదారులు చదువుట పంచాయతీ ఆఫీసు పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును

పనులు	ఎస్టిమేటు మొత్తం రూ
మార్కెటు రోడ్డు గ్రావెలువేయుట	3000/-
ఆత్రేయపురం రోడ్లు గ్రావెలువేయుట	3000/-
[illegible] దక్షిణరోడ్డు గ్రావెలువేయుట	1000/-
[illegible] వీధులు గ్రావెలువేయుట	1000/-
[illegible] రోడ్డు గ్రావెలువేయుట	1500/-
[illegible] రోడ్డు మెటలువేయుట	2000/-
[illegible] మెటలువేయుట	5000/-
[illegible] నూతి ప్లాటుఫారముకట్టుట	800/-

(ఈ పనులకు పనులకు టెండర్లు రావాల్సిన క్రింద గీర్చి వెల్లించబడలెను)

(సం) కె. సూర్యనారాయణ
ఎగ్జిక్యూటివు ఆఫీసరు
ఆత్రేయపురం గ్రామ పంచాయతీ

పశువులు. కోళ్ళ అఖిల భారత ప్రదర్శన

సందర్శించండి

ఢిల్లీ

1974 నవంబరు 28 — డిసెంబరు 5

ప్రదర్శనలో

- మేలిజాతి ఎద్దులు, గేదెలు, గొర్రెలు మేకలు పందులు, కోళ్ళ మొ॥
- ప్రసిద్ధమైన, అరుదైన, ఇంకా అన్యదేశీయ సంకర జాతులు
- పశుపోషణ, పశుపాలన, ఆటవీపాలన, కుటుంబనియంత్రణలో ఇటీవలి ప్రగతి ప్రదర్శన
- పశువులు—కోళ్ళ మేత, పందులు, పరికరాలు, క్రిమి సంహారకాల ప్రస్తుత ఉత్పత్తిదారుల ఏర్పాటుచేసే శాలలు.

ప్రతి సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, చలన చిత్ర ప్రదర్శనలు.

అత్యుత్తమంగా నిర్ణయింపబడే కోడెలు ఆవులు, ఆవుపెద్దలు, ఎద్దు, గొర్రెలు, మేకలు, పందులు, కోళ్ళు మొ॥వాటికి బహుమతులిస్తారు.

పాల్గొనువారికి:

పోటీలో ప్రవేశపెట్టే పశుగణము, కోళ్ళ మొ॥వాటి ఎంట్రీఫారాలు స్వీకరించేందుకు ఆఖరుతేదీ: 15 నవంబరు, 1974.

ప్రవేశం ఉచితం

వివరాలకు సంప్రదించండి:
డైరెక్టర్ ఆఫ్ ఆనిమల్ హస్బండ్రీ, ఆంధ్రప్రదేశ్ లేదా
ది జాయింట్ డైరెక్టర్ (లైవ్‌స్టాక్)
లైవ్‌స్టాక్ యూనిట్,
డైరెక్టరేట్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్,
మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్,
(డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్),
కర్టన్ రోడ్ బాబా స్మారక్ సదన్,
డా. అంబేద్కర్ రోడ్, న్యూఢిల్లీ.
నవంబరు 20 తర్వాత
ఢిల్లీ ఎర్రకోట మైదానంలోని కేంప్ ఆఫీసును సంప్రదించండి.

స్థలం ఎర్రకోట మైదానం ఢిల్లీ

davp 74/281

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor Narla Venkateswara Rao

వెస్టిండీస్ క్రికెట్ జట్టు బొంబాయి రాక

బొంబాయి, నవంబర్ 4 — క్లయివ్ లాయిడ్ నాయకత్వాన వెస్టిండీస్ క్రికెట్ జట్టు నేటి ఉదయం విమానంలో ఇక్కడకు వచ్చింది. జట్టులో 17 మంది సభ్యులు వున్నారు.

వారికి విమానాశ్రయంలో ఆదరపూర్వకమైన స్వాగతం లభించింది. విమానాశ్రయానికి వచ్చినవారిలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమ్ తర్దేరంగులా, కార్యదర్శి శ్రీ ఎం. వి. వర్దేగాన్కర్, భారత జట్టు మాజీ కెప్టెన్ శ్రీ అజిత్ వాడేకర్ ప్రభృతులు వున్నారు.

వెస్టిండీస్ జట్టు ఇక్కడ నుంచి అరవ తేదీన పూనా వెళ్ళి అక్కడ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడుతుంది. ఈ పర్యటనలో వారు బదు చెన్నై, ఎనిమిది మామూలు పోటీలు. వాడేకర్ సహాయార్థం ఒక పోటీలో ఆడతారు.

దక్షిణ ఆస్ట్రేలియా-ఎం. సి. సి. క్రికెట్ మ్యాచ్

అడిలాయిడ్, నవంబరు 4— నేడు చివరి రోజున టీ విరామ సమయానికి, ఎం. సి. సి. విజయం సాధించడానికి రెండవ ఇన్నింగ్స్‌లో 219 పరుగులు సాధించవలసి వున్నది. స్కోరు వివరాలు: ఎం. సి. సి. తొమ్మిది వికెట్లకు 340 డిక్లేర్, దక్షిణ ఆస్ట్రేలియా 247, 320.

డేవిస్‌కప్ ఫైనల్ సమస్య

పారిస్, నవంబర్ 4— వచ్చే సంవత్సరం కూడా ఇండియా, దక్షిణాఫ్రికాలు ఫైనల్ ఆడే పరిస్థితి వున్నదని డేవిస్ కప్ కమిటీ అధ్యక్షుడు హార్డ్‌కార్ట్ వుర్స్ అన్నారు. ఈ సంవత్సరం ఫైనల్ దక్షిణాఫ్రికాతో ఆడడానికి ఇండియా తిరస్కరించింది.

వచ్చే వారంలో రోమ్‌లో సమావేశం కానున్న డేవిస్‌కప్ కమిటీ ఈ సమస్యను పరిష్కరించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఆసియా హాకీ జట్టు ఆటగాళ్ళ స్వదేశ పయనం

వాఘా, నవంబరు 4— ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ పాకిస్తాన్. ఇండియాలో 14 మ్యాచ్‌లు ఆడిన ఆసియా హాకీ జట్టులోని క్రీడాకారులు ఎవరికివారికి వారు వెళ్ళిపోయారు. పాకిస్తాన్‌కు చెందిన క్రీడాకారులు. అధికారులు ఇక్కడ నున్న ఇక్కడ సరిహద్దుదాటి పాకిస్తాన్‌లోకి వెళ్ళారు.

ఫుట్‌బాల్‌లో నాగాలాండ్‌తో ఆంధ్ర పోలీసు జట్టు డ్రా

జలంధర్, నవంబరు 4—నిన్న ఇక్కడ 31వ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ హోకీలో నాగాలాండ్-ఆంధ్ర జట్టుల మధ్య పోటీ 2—2 తో డ్రా అయింది.

సోవియెట్ వెయిట్ లిఫ్టర్ ప్రతిభ

మాస్కో, నవంబర్ 4—సోవియెట్ వెయిట్ లిఫ్టర్ దావి రిగర్ట్ మిడిల్ హెవీ వెయిట్‌లో 390 కిలోగ్రాములు ఎత్తి కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పారు.

ఆంధ్ర పశ్వవిద్యాలయం బాస్కెట్‌బాల్ ట్రయల్స్

గుంటూరు, నవంబరు 4 — దక్షిణ మండల అంతర్విశ్వవిద్యాలయ బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొనే ఆంధ్ర విశ్వవిద్యాలయజట్టు ఎన్నిక ట్రయల్స్ ఇంతకు ముందు పేర్కొన్నట్టుగా 6, 7, 8 తేదీలలో కాక, 9, 10 తేదీలలో జరుగుతాయని గుంటూరు జి. కె. సి కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వై. రోశయ్య తెలియచేస్తున్నారు.

విపణివీథి

బంగారం, వెండి

బొంబాయి, నవంబరు 4—

బంగారం స్టాండర్డ్	508-00
.. ప్రయివేటు	—
.. పావరిన్	—
వెండి (996)	1195-00
.. (916)	1170-00

మద్రాసు, నవంబరు 4—

బంగారం పావరిన్	410-00
వెండి కిలో	1115-00
.. పదిగ్రాములు	11-85

నూనెలు

విజయవాడ, నవంబరు 4—

కొబ్బరినూనె డబ్బా	186-00
నువ్వులనూనె (పది కిలోలు)	92-03
వేరుసెనగ నూనె	775-00

అపరాలు

మినుములు క్వింటాల్	185-00
పెసలు	195-00
సెనగలు	260-00
కందులు	265-00
ధనియాలు	375-00

బెల్లం

అనకాపల్లిలో ఒకటవ రకం	224-50
మూడవ రకం	205-00
తునిలో ఒకటవ రకం	195-00
" మూడవ రకం	165-00

బియ్యం

సంబల్లు	246-00
అక్కుపట్టు	219-00

ధాన్యం

సంబల్లు	—
అక్కుపట్టు	140-00

చక్కెర

మద్రాసులో	458-00	460-00

కొత్త రకం బియ్యం మర

హ్యూస్లీ, నవంబరు 4—బియ్యం దిగుబడిని అధికం చేసి, తవుడు నుంచి భాగ్యతైలం తయారీకి అనువైన కొత్త మిల్లింగ్ పద్ధతిని రూపొందించారు. దేశ వ్యాప్తంగా ఈ కొత్త పద్ధతి అమలుకు సిద్ధంగా వున్నది.

గ్రామీణ ప్రాంతాలలోవున్న హల్లింగ్ యంత్రాలను ఈ పద్ధతికి అనువుగా మార్పు చేయడం వల్ల బియ్యం మర ఆడించడంలో విప్లవాత్మకమైన మార్పు సంభవించనున్నదని భారత ఆహార సంస్థ చైర్మన్ శ్రీ ఆర్. ఎన్. జోషా చెప్పారు.

కేంద్ర మంత్రి శ్రీ త్రిపాఠి తిరుపతికి రాక

తిరుపతి, నవంబరు 4—కేంద్ర ట్రాన్స్‌పోర్టు షిప్పింగ్ శాఖల మంత్రి శ్రీ కమలాపతిత్రిపాఠి మొన్న ఇక్కడికి వచ్చి తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించారు.

తరువాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని జాతీయ రహదారుల పరిస్థితిని మెరుగుపరచడానికి దర్యాప్తు తీసుకొంటున్నట్టు తెలియచేశారు. దేశంలోని అన్ని జాతీయ రహదారులను పెద్దవి చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, వాటితోపాటు తరాష్ట్రంలోని వాటినికూడా వెడల్పుచేయడం జరుగుతుం దన్నారు.

విశాఖపట్టణంలోని అభివృద్ధి కార్యక్రమాలు అతిత్వరలోనే పూర్తిఅవుతాయని కేంద్ర మంత్రి శ్రీ త్రిపాఠి చెప్పారు.

రాష్ట్రంలో సూపర్ థర్మల్ విద్యుత్కేంద్రం

కేంద్ర మంత్రికి శ్రీ సీతారామస్వామి విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 4— ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వాణిజ్య మండలుల సమాఖ్య మాజీ అధ్యక్షులు, పారిశ్రామికాభివృద్ధి సంఘం అధ్యక్షులు శ్రీ సి. వి. సీతారామస్వామి మొన్న కేంద్ర ఇంధన శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకుని, రెండు లేక మూడువేల మెగావాట్ల ఉత్పాదక శక్తికల సూపర్ థర్మల్ విద్యుత్కేంద్రాన్ని స్థాపించి, ఆంధ్రప్రదేశ్‌లోని బొగ్గు వనరులను సద్వినియోగం చేయవలసిందిగా కోరారు.

రాష్ట్రం నిత్యం విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్న దృష్ట్యా, ఇలాంటి విద్యుత్కేంద్రం అవసరాన్ని ఆయన వొక్కి చెప్పారు.

శ్రీ నార్ల తాతారావు సాంకేతిక సంఘం నివేదిక అందిన అనంతరం ఈ విషయం పరిశీలించగలమని శ్రీ పంత్ చెప్పారు.

మహారాష్ట్రలో నాటు పిస్తోళ్ళ తయారీ కేంద్రం

కొల్హాపూర్, నవంబర్ 4— హత్కంగలే తహసీల్‌లోని వడగాం గ్రామంలో దొంగతనంగా రివాల్వర్లు తయారుచేస్తున్న చిన్న ఫ్యాక్టరీని పోలీసులు మొన్న పట్టుకున్నారు. అది పిస్తోళ్ళు, తూటాలు, ఇతర సామగ్రినికూడా స్వాధీనం చేసుకున్నారు. ఫ్యాక్టరీ నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు.

పారిపోయిన నేరస్తులకు ఆ వ్యక్తి పిస్తోళ్ళు సరఫరా చేస్తున్నట్టు సమాచారం రావడంతో పోలీసులు ఈదాడి జరిపారు.

ఐదు లక్షలకు పైగా నిరుద్యోగులు

సెప్టెంబరు అఖరుకు రాష్ట్రంలో పరిస్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 4— కడచిన సెప్టెంబరు నెలలో రాష్ట్రంలోని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో 29077 మంది అభ్యర్థులు ఉద్యోగాల నిమిత్తం నమోదు చేసుకున్నారు. 2343 మందికి ఉపాధి చూపడం జరిగింది. వీరిలో 171 మంది మహిళలు, 311 మంది షెడ్యూల్డు కులాలు, 54 మంది షెడ్యూల్డు తరగతులకు చెందిన వారు.

సెప్టెంబరు అఖరుకు 572323 మంది నిరుద్యోగులు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి రిజిస్టరులలో నమోదు అయివున్నారు. వీరిలో 41712 మంది షెడ్యూల్డు కులాల వారు, 3848 మంది షెడ్యూల్డు తరగతుల వారు, 54135 మంది మహిళలు.

వీరి విద్యార్హతలు చూస్తే. ఇంజనీర్లు, డాక్టర్లు, పోస్టుగ్రాడ్యుయేట్లు 12989 మంది. గ్రాడ్యుయేట్లు 40765. మెట్రిక్యులేట్లు 2,12,420 మంది వున్నారు.

వర్గాల్, ప్రయివేటు రంగాలకు చెందిన 769 మంది యజమానులు 2467 ఖాళీలను ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలకు ఎరుక పరిచారు. ఈ ఖాళీలకు వివిధ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలనుంచి 18991 మంది అర్హతగల అభ్యర్థులను పంపారు.

హైదరాబాద్, నవంబర్ 4— కార్మికులకు సంబంధించి వినియోగదారుల ధరల సూచి ఆయా ప్రాంతాలలో ఈ కి దివిధంగా వున్నది:

హైదరాబాదు-308 విశాఖపట్టణం 289 రాజమండ్రి 289, ఆదోని 276 వరంగల్ 293, చక్కెరనగర్ 303, కాగజ్‌నగర్ 277

ఆకాశవాణి

బుధవారం, నవంబరు 6

విజయవాడ

ఉ॥ 7.15 అరుణోదయం. 7.30 వార్తా వ్యాఖ్య. మ॥ 12.05 అల్లం సోమేశ్వరరావు. 12.40 కార్మికుల కార్యక్రమం. 1-20 చిత్రతరంగిణి. 1.30 మహిళా సమాజం. 2.10 కల్పలత. సా॥ 6.30 జయశంకర ప్రసాద్ కావ్యకళ: ప్రసంగం: ఎం.ఎస్. కామేశ్వరి. 7.15 వంకర కొబ్బరి. 7.45 వార్తా వాహిని. 8.00 ఆంగ్లంలో ప్రసంగం. 8.30 ఈ మానవుపాట. 8.35 యువవాణి. 9.15 అయిదవ వంతవర్ష ప్రణాళిక విశేషతలు: ఆంగ్లంలో గోష్ఠి 9.45 విజయరాఘవరావు వేణువు.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 7.15 ఈ పాట వేస్కుకుందాము. 7.30 చిత్రసీమ. 7.45 లలిత సంగీతం. విజయలక్ష్మి శర్మ. వేదవతి ప్రభాకరరావు. 8.20 కె. చంద్రమౌళి. మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు. మన ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలు. కె. ఎం. పి. నరసింహారావు. 12.05 టి. ఎన్. కృష్ణన్: వయొలిన్. 1.30 మహిళా సమాజం. సా॥ 6.30 బాలనిహార్. 7.15 కోళ్ళ ఫారం ప్రారంభించాలంటే. 1 వ పాఠం. నిర్వహణ: డాక్టర్ ఎన్. వి. రమణారావు. 7.45 వార్తా వాహిని. 8.30 మీరు కోరిన పాటలు. 9.15 సంగీత రూపకంనుంచి గేయాలు. 9.45 చిత్రసీమ. 10.00 రేడియో సంగీత సమ్మేళనం: ఎస్. బాలచందర్: వీణ. 11.00 రేడియో సంగీత సమ్మేళనం: ఆర్. కె. శ్రీరంతన్: గాత్రం.

హైదరాబాద్ — బి

ఉ॥ 7.05 వి. పార్వతి: సితార్. 7.30 పిల్లిగానే. 7.50 విశ్వవిద్యాలయం విద్యార్థులకు. 8.10 కర్ణాటక సంగీతం: ఎం. ఎస్. లక్ష్మి. 8.35 చిత్రసీమ. మ॥ 2.00 లాల్ గిరిజ. తల్లా. 2.20 పిల్లిగానే. సా॥ 5.30 కె. లక్ష్మి: వీణ. 5.45 పిల్లిగానే. 7.20 చిత్రసీమ. 7.50 మీరు మదివారా? 8.35 ప్రాదేశిక సంగీత్: కోలా మెడ్‌గన్‌కర్, సుధా మల్హోత్రా, హెచ్. అహమద్.

మద్రాసు — ఎ

ఉ॥ 6.35 మధురై సోమసుందరం, 7.45 చిత్రగానం. 8.00 ఆయి ఎం. కృష్ణన్. తిరుప్పూర్ కడలి వీరరాఘవన్: వయొలిన్. కుత్రాలం విశ్వనాథ అయ్యర్: మృదంగం. మ॥ 12.02 కె. ఎస్. పళ్ళిస్వామి: వయొలిన్. 12.30 తిరువేంగాడు సుబ్రహ్మణ్యపిళ్లై: నాదస్వరం. 2.30 ముడికొండాన్ ఆర్. వి. రాజేశ్వరి. 3.00 ట్రాన్సిస్టర్. సా॥ 8.45 లండన్ బి. బి. సి. గవర్నర్ శ్రీమతి ఫ్లోరెన్సతో ఆర్. సుబ్రహ్మణ్యగోష్ఠి. 9.15 పి. ఎస్. నారాయణస్వామి. 9.45 పిల్మ్ ట్యూన్‌లు.

మద్రాసు — బి

ఉ॥ 7.45 కె. వీరమణి. రాధ. మ॥ 12.40 పాశ్చాత్య సంగీతం. సా॥ 5.00 క్రీడారామం. 8.15 పండిట్ రవిశంకర్: సితార్. 9.15 స్పాట్‌లైట్. 9.30 అన్నపూర్ణ: వాటిక రచన: జి. భానుమూర్తి 10.00 పాశ్చాత్య సంగీతం.

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

మీరు పండించే ప్రతి పైరుకు వేయదగిన మంచి రసాయనిక ఎరువు. ఎందుచేత?



అన్ని పైరులకు అవసరమైన ముఖ్య పోషక పదార్థాలు నత్రజని, భాస్వరామ్లములు సమ పాళ్లలో అత్యధికంగా వున్నందు మూలాన!

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0లో నత్రజని, భాస్వరామ్లము ఎక్కువగా వున్నాయి. అంటే 100 కిలోల ఎరువులో మొత్తం 56 కిలోల పోషక పదార్థాలున్నాయి. అందుచేత ఎకరా భూమిలో వేయవలసిన గ్రోమోర్ ఎరువుల మోతాదు మామూలు ఎరువులకంటే తక్కువ

గ్రోమోర్ 28-28-0 వరి, గోధుమ, చెఱకు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, మిరప, కూరగాయలు మరియు అన్ని పైరులకు వేయుటకు అనువైన, పోషక పదార్థాలు ఎక్కువ నిష్పత్తిలో లభింపజేయు కాంప్లెక్సు ఎరువు

ఇంతెందుకు — గ్రోమోర్ 28-28-0 వేసి ప్రతి పైరు నుంచి ఎక్కువ పంట దిగుబడి పొందవచ్చు

దీనిలోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి పైరుకు కావలసిన నత్రజని వృధాపోకుండా పైరు తీసుకుంటుంది. భాస్వరామ్లం నీటిలో కరుగుట వలన తొందరగా, తేలికగా మొక్కలు గ్రహించ గలవు

ఈ విధంగా ముఖ్యమైన రెండు పోషక పదార్థాలు వృధాకాకుండా సకాలంలో లభించడంతో మీ పైరు ధృఢమైన వ్రేళ్లతో ఏపుగా పెరుగుతుంది

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 చిన్న చిన్న గుళ్లగా వుంటుంది అందుచేత పొలం అంతటా సమానంగా చల్లి మంచి ఫలితం పొందవచ్చు



మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి:

నీటిలోని నత్రజనిలో కొంత భాగం మరుగు నీటిలో కొట్టుకొని పోయి వృధా అవుతుంది. భాస్వరామ్లము, నీటిలో కరిగే స్వభావము తక్కువై, పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.



గ్రోమోర్ ఎరువులు వేసినవుడు ఫలితం చూడండి

గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది కాబట్టి పైరుకు కావలసిన విధ గా సకాలంలో లభిస్తుంది. దీని వలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.



మిరప జొన్న

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి

కోరమండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

Coromandel Gromor

చేనుకు చేవ, రైతుకు రొక్కం—గ్రోమోర్

AIYARS-CF. 427 TL

ఎరువులు ఎక్కువైనా, తక్కువైనా క్రొత్త వంగడాలే ఎక్కువ దిగుబడినిస్తాయి.